www.prajavinikidi.com RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -180 బుధవారం 1 అక్టోబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## త్వరలోనే నిజానిజాలు

### నన్ను ఏమైనా చేసుకోండి... మా వాళ్లను వేధించవదు

ద: టీవీకే చీఫ్ విజయ్ భావోద్వేగ వీడియో

ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని ఆవేదన

త్వరలోనే బాధితులను స్వయంగా కలుస్తానని వెల్లడి



2లో.

## గాజా శాంతికి ట్రంప్ ప్లాన్... స్వాగతించిన ప్రధాని మోదీ

గాజా యుద్ధం ముగింపునకు ట్రంప్ 20 సూత్రాల ప్లాన్

ట్రంప్ చొరవను స్వాగతించిన ప్రధాని మోదీ

హమాస్ ఒప్పుకుంటే 72 గంటల్లో బందీల విడుదల

తిరస్కరిస్తే ఇజ్రాయెల్‌కు పూర్తి స్వేచ్ఛ ఇస్తామని ట్రంప్ హెచ్చరిక

గాజాలో తాత్కాలిక ప్రభుత్వం, అంతర్జాతీయ పర్యవేక్షణ

ట్రంప్ ప్లాన్‌కు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు మద్దతు



2లో.

# ధాన్యం సేకరణకు భారీ లక్ష్యం

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్ /సెప్టెంబర్ 30 ప్రజావినికిడి** ఈ ఖరీఫ్ సీజన్‌లో అత్యధికం గా ధాన్యం సేకరణకు సిద్ధమవుతున్నాయని, సేకరణ లక్ష్యాల ను అత్యవసరంగా సవరించాలని, డెలివరీ నిబంధనలను సడలించాలని, అదనపు నిల్వ, రవాణా సౌకర్యాలను కల్పించాలని కేంద్ర ప్రభుత్వానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో దాదాపు 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని లక్ష్యం గా ఉందని, ఇది తెలంగాణ చరిత్రలో అప్పటి వరకు లేదని దేశంలోని ఏ రాష్ట్రంలో లేనంత అత్యధికమని, గత ఏడాది రికార్డు 67 లక్షల మెట్రిక్ టన్నులు అని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. 45-50 ఎల్ఎంటిలు సన్నటి వరి మరియు 30-35 ఎల్ఎంటిలు ముతక ధాన్యం సేకరించనున్నామని ఆయన వివరించారు. క్వింటాలు ధాన్యానికి రూ. 2,389 కనీస మద్దతు ధర (సుమారు రూ. 2,400 వరకు) నిర్ణయించిన తర్వాత, 80 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణకు దాదాపు రూ. 20,000 కోట్లు వ్యయం అవుతుందని, బోనస్ చెల్లింపులు,రవాణా ఖర్చులతో, ఖర్చు రూ. 24,000 నుంచి రూ. 26,000 కోట్ల మధ్య పెరుగుతుందని వివరించారు. దేశంలో ఒకే పంట వరి పంట కోసం ఖర్చు చేయాల్సిన అత్యధిక మొత్తం ఇది అని ఆయన అన్నారు. కెఎంఎస్ 2024-25 కోసం కస్టమ్ మిల్డ్ రైస్ (సిఎంఆర్) డెలివరీ గడువును నవంబర్ 12 వరకు పొడిగిస్తూ, పార్బాయిల్డ్ రైస్‌గా మాత్రమే సరఫరాను తప్పనిసరి చేస్తూ జారీ చేసిన ఉత్తర్వుపై ఉత్తమ్ కుమార్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. 'ముడి బియ్యం మార్పిడికి ఖరీఫ్ వరి మరింత అనుకూలంగా ఉంటుందని. అందుబాటులో ఉన్న స్టాక్‌లో 7.80 లక్షల మెట్రిక్ టన్నులు ముడి బియ్యం మిల్లర్ల వద్ద ఉన్నాయి,మిగతా 2లో...



## పూర్వోదయ పథకం కింద ఏపీకి నిధులు కేటాయించండి

- వెనుకబడిన ప్రాంతాలకు ఆ నిధులే కీలకం..
- నిర్మలా సీతారామన్ కు వివరించిన సీఎం చంద్రబాబు
- రాష్ట్రంలోని ప్రాజెక్టుల ప్రణాళికలను వివరించిన ముఖ్యమంత్రి
- పోలవరం పురోగతిపై కేంద్ర జలశక్తి మంత్రితోనూ చర్చలు

**ఢిల్లీ /సెప్టెంబర్ 30 ప్రజావినికిడి** ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన ప్రాంతాల ఆర్థిక ప్రగతికి 'పూర్వోదయ' పథకం కింద ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.మిగతా 2లో...

## హామీలన్నీ గాలికి ఎగిరిపోయాయి

- ఇంటింటికీ బాకీ కార్డులు పంచుతాం
- ఎంత బాకీ ఉన్నారో నిలదీయాలి
- స్థానిక ఎన్నికల్లో నిలదీసి అడుగుతాం
- సర్కార్‌పై మండిపడ్డ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట/సెప్టెంబర్ 30 ప్రజావినికిడి** తెలంగాణ కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి గ్యారంటీలకు టాటా చెప్పిండు.. లంకె బిందెలకు వేటపట్టిండు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సెటైర్లు వేశారు. అబద్ధపు హామీలతో నమ్మించి గొంతు కోసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల కార్యక్రమంలో హరీష్ రావు పాల్గొని ప్రసంగించారు.కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏం బాకీ పడింది? ఒక్కొక్క మహిళకు ఎంత బాకీ పడింది? ఒక్కొక్క రైతుకు ఎంత బాకీ పడింది? ఒక్కొక్క ఇంటికి ఎంత బాకీ పడ్డదో తెలిసేలా బాకీ కార్డు విడుదల చేస్తున్నాం అన్నారు. వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న వారు పండుగకు ఊర్లకు వస్తారు. సిద్దిపేట నియోజకవర్గంలో మిగతా 2లో...



## హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సజ్జనార్



**హైదరాబాద్/సెప్టెంబర్ 30ప్రజావినికిడి** హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా వీసీ సజ్జనార్ బాధ్యతలు స్వీకరించారు. గత నాలుగేండ్లుగా ఆర్టీసీ ఎండీగా బాధ్యతలు నిర్వహిస్తున్న సజ్జనార్‌ను.. మూడు రోజుల క్రితం ప్రభుత్వం హైదరాబాద్ సీపీగా బదిలీ చేసింది. ఇప్పటి వరకు సీపీగా ఉన్న సీవీ ఆనంద్‌ను హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీగా ట్రాన్స్‌ఫర్ చేసింది. దీంతో మంగళవారం ఉదయం సీపీ కార్యాలయంలో ప్రత్యేక పూజల అనంతరం సీవీ ఆనంద్ నుంచి సజ్జనార్ బాధ్యతలు స్వీకరించారు.

## ట్యాంక్‌బండ్‌పై ఘనంగా సద్దుల బతుకమ్మ

ఆకట్టుకున్న మహిళల బతుకమ్మ ప్రదర్శన

హాజరైన మంత్రులు కొండా సురేఖ, పొన్నం తదితరులు



2లో.

# దేశం గర్వపడేలా ఆడావు

## తిలక్ వర్మకు సీఎం రేవంత్ రెడ్డి ప్రశంస

### సీఎంకు బ్యాట్‌ను బహూకరించిన క్రికెటర్

**హైదరాబాద్,/సెప్టెంబర్ 30ప్రజావినికిడి** ఆసియా కప్ 2025 ఫైనల్లో వీరోచిత ఇన్నింగ్స్‌తో పాకిస్తాన్‌పై చిరస్మరణీయ విజయాన్ని అందించిన తెలుగు తేజం తిలక్ వర్మను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఘనంగా సన్మానించారు. మంగళవారం సాయంత్రం జూబ్లిహిల్స్‌లోని నివాసంలో సీఎం రేవంత్ రెడ్డిని తిలక్ వర్మ, కోచ్ సలామ్ బయాచ్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసిన సీఎం తిలక్ వర్మను సత్కరించారు. క్రికెట్ బ్యాట్, తన జెర్సీ సహా క్యాప్‌ను ముఖ్యమంత్రికి తిలక్ వర్మ బహుకరించాడు. తిలక్ వర్మ బహుకరించిన బ్యాట్‌తో రేవంత్ రెడ్డి తన కార్యాలయంలోనే షాడో బ్యాటింగ్ చేసి అలరించారు.మిగతా 2లో...



## కిటకిటలాడుతున్న ఆర్టీసీ బస్సులు

సొంతూళ్ళకు సొంత వాహనాల్లోనే

రైళ్లలో జనరల్ కంపార్ట్‌మెంట్ తిప్పలు

సరదా దసరా కోసం మారిన ట్రెండ్

ఒకేరోజు గాంధీజయంతి, విజయదశమి

పండుగజోష్ అడ్జెస్ట్‌మెంట్

2లో.

# త్వరలోనే నిజానిజాలు

**చెన్నై:/ప్రజావినికిడి** కరూర్ తొక్కిసలాటపై తమిళగ వెట్రి కజగం (టివికె) పార్టీ అధినేత విజయ్ వీడియో సందేశం విడుదల చేశారు. ఘటన జరిగిన తర్వాత తొలిసారి విజయ్ తన సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "కరూర్ ఘటన నన్ను తీవ్రంగా కలచివేసింది. నాపై అమితమైన ప్రేమతో ప్రజలు ర్యాలీకి తరలివచ్చారు. త్వరలోనే కరూర్ వెళ్లి బాధితులను పరామర్శిస్తా. మేము ఎలాంటి తప్పు చేయకున్నా మాపై కేసు పెట్టారు. నిజం త్వరలోనే బయటపడుతుంది. ఏం జరిగిందనేది ప్రజలకు వాస్తవాలు తెలుసు. ఇలాంటి పరిస్థితులను ఎప్పుడూ ఎదుర్కోలేదు. నా హృదయం ఆవేదనతో నిండిపోయింది. సిఎం స్టాలిన్ ప్రతీకారం తీర్చుకోవాలని చూస్తున్నారా.? స్టాలిన్ కావాలంటే నాపై ప్రతీకారం తీర్చుకోవచ్చు. కానీ, నాపై కోపం.. మా నాయకులపై చూపించవద్దు. కరూర్‌లో ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది. నేను ఎప్పుడూ ఎవరికీ అపకారం తలపెట్టలేదు. మా నాయకులపై కేసులు ఎందుకు పెడుతున్నారు. ర్యాలీ కోసం అన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. ఊహించని ఘటన జరిగింది. ఇకపై మరింత బలంగా ప్రజల్లోకి వెళ్తాం" అని అన్నారు. సెప్టెంబర్ 27వ తేదీన కరూర్‌లో నిర్వహించిన విజయ్ రాజకీయ ర్యాలీకి పెద్ద ఎత్తున అభిమానులు రావడంతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో 39 మంది ప్రాణాలు కోల్పోగా.. 83 మందికి పైగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన తమిళనాడు పోలీసులు ఇప్పటివరకూ ముగ్గురిని అరెస్ట్ చేశారు. ఘటనపై విచారణ పూర్తి అయ్యే వరకూ విజయ్ ఎలాంటి ర్యాలీలు చేయకుండా ఉండేందుకు ఆదేశాలు ఇవ్వాలని బాధిత కుటుంబసభ్యులు మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు.

# గాజా శాంతికి ట్రంప్ ప్లాన్... స్వాగతించిన ప్రధాని మోదీ

**ఢిల్లీ/సెప్టెంబర్ 30ప్రజావినికిడి**

గాజాలో ఇజ్రాయెల్-హమాస్ మధ్య జరుగుతున్న భీకర యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన శాంతి ప్రణాళికను భారత ప్రధాని నరేంద్ర మోదీ స్వాగతించారు. ఈ ప్రతిపాదన పాలస్తీనా, ఇజ్రాయెల్ ప్రజలకు దీర్ఘకాలిక శాంతి, భద్రతను అందిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పశ్చిమాసియా ప్రాంతంలో సుస్థిరతకు ఈ ప్లాన్ దోహదపడుతుందని పేర్కొన్నారు. మంగళవారం వైట్‌హౌస్‌లో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో భేటీ అయిన అనంతరం ట్రంప్ ఈ 20 సూత్రాల శాంతి ప్రణాళికను అధికారికంగా వెల్లడించారు. దీనిపై ప్రధాని మోదీ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. "గాజా వివాదాన్ని ముగించేందుకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సమగ్ర ప్రణాళికను మేం స్వాగతిస్తున్నాం. ఇది పాలస్తీనా, ఇజ్రాయెల్ ప్రజలతో పాటు పశ్చిమాసియా ప్రాంతానికి దీర్ఘకాలిక శాంతి, భద్రత, అభివృద్ధికి మార్గం సుగమం చేస్తుంది" అని ఆయన తన పోస్టులో తెలిపారు. ట్రంప్ చొరవకు అందరూ మద్దతివ్వాలని ఆయన కోరారు.

# కిటకిటలాడుతున్న ఆర్టీసీ బస్సులు

### సొంతూళ్ళకు సొంత వాహనాల్లోనే

**హైదరాబాద్ /సెప్టెంబర్ 30ప్రజావినికిడి**

దసరా వేడుకల్ని సరదాగా గ్రామాల్లో చేసుకొనేందుకు గ్రేటర్ హైదరాబాద్ ప్రజలు సొంతూళ్లకు పయనమవుతున్నారు. ఏటా ఆర్టీసీ బస్సుల్లో అధికంగా ఊర్లకు వెళ్లే ప్రయాణీకులు ఈ సారి కాస్త తటపటాయిస్తున్నారు. అయితే ఉచిత ప్రయాణం కారణంగా మహిళలు మాత్రం ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణం చేస్తున్నారు. రద్దీకి తగినట్టు ఉచిత బస్సుల సంఖ్యను మాత్రం ఆర్టీసీ అధికారులు పెంచలేదు. స్పెషల్ బస్సుల్లో 'మహాలక్ష్మి' ఆధార్ చెల్లదంటూ బోర్డులు పెట్టారు. మరోవైపు రైళ్లలోనూ రిజర్వేషన్ల సమస్య ఉంది. తెలంగాణ ప్రాంతంలో రైలుమార్గం పరిమితం కావడంతో వాటిలో ప్రయాణించేవారి సంఖ్యా అలాగే ఉంది. అయితే ఆయా రూట్లలో రద్దీకి అనుగుణంగా రైల్వే అధికారులు జనరల్ బోగీల సంఖ్య పెంచలేదు.

దీనితో జనరల్ కంపార్ట్‌మెంట్లు కిటకిటలాడుతున్నాయి. ఈ ఏడాది దసరాకు వాతావరణం ఏమాత్రం సహకరించకపోవడంతో ప్రజల్లో పెద్దగా పండుగ మూడ్ కనిపించట్లేదు. భారీ వర్షాలతో గ్రామాల్లో వైరల్ జ్వరాలు, రోడ్లు కొట్టుకుపోవడం, వాగులు, వంకలు పొంగి పొర్లడం వంటి ఘటనలు సర్వసాధారణంగా కనిపిస్తున్నాయి. మరోవైపు దసరా పండుగ రోజే గాంధీ జయంతి కూడా రావడంతో గ్రామీణంలో ఉత్సాహం తగ్గింది. ఆరోజు మద్యం, మాంసం దుకాణాలు బంద్ ఉండటంతో పండుగ జోష్‌ను ఒకరోజు వెనక్కి లేదా ఒకరోజు ముందుకు జరపుకోవాలని గ్రామాల్లో తీర్మానాలు చేస్తున్నారు. గ్రామాల్లో దేవాలయాలు ముస్తాబయ్యాయి. వాహనపూజలు, జమ్మి చెట్లకు పూజ (బంగారం), పాలపిట్టల దర్శనాలకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# హామీలన్నీ గాలికి ఎగిరిపోయాయి

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి ఇంటికి బాకీ కార్డు పంపిణీ చేయాలి. గ్రామ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు అందరు కలిసి ప్రతి ఇంటికి పోయి ఈ బాకీ కార్డుని అందజేసి కాంగ్రెస్ పార్టీ ఆ ఇంటికి ఎంత బాకీ పడిందో వివరించాలన్నారు. కాంగ్రెస్ మోసాలను, కాంగ్రెస్ పాలనను ఎండగట్టాలి. ప్రతి ఇంట్లో ఈ చర్చ జరగాలి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కుర్చీలో కూర్చుంటే కేసీఆర్ చేసింది కరెక్ట్ అని రేవంత్ రెడ్డికి అర్థమైంది..ల్గ÷తుబంధు ఇప్పుడైతే రూ. 10000 మేము వస్తే రూ. 15000 ఇస్తామన్నారు. పోయిన వానకాలం రైతు బంధు మొత్తానికే ఎగ్గొట్టిండు. పోయిన యాసంగిలో మూడెకరాల వారికి ఇచ్చిండు మిగతా వాళ్లందరికీ ఎగ్గొట్టిండు. ఇప్పుడు పంచాయతీ ఎన్నికలు ఉన్నాయని రూ. 12,000 ఇచ్చిండు. మిగతా మూడు వేలు ఎగ్గొట్టిండు. ప్రతి రైతుకు కాంగ్రెస్ పార్టీ రూ. 75 వేల రైతుబంధు బాకీ పడింది. రైతుబంధు రైతుకి ఇస్తాం. కౌలు రైతుకి ఇస్తామన్నారు. ఒక రూపాయి అయినా కౌలు రైతుకు ఇచ్చారా? కరోనా వచ్చినా కేసీఆర్ ఎమ్మెల్యేలు, మంత్రుల జీతాలు బంద్ పెట్టిండు గాని రైతులకు రైతుబంధు ఆపలేదన్నారు. 97 శాతం మంది రైతులు 10 ఎకరాలలోపే ఉన్నారు. 200 ఉన్న పెన్షన్‌ని కేసీఆర్ 2000 చేసిండు. పదొంతులు పెన్షన్ పెంచిండు కేసీఆర్. కాంగ్రెస్ 4000 పెన్షన్ ఇస్తా అన్నది ఈరోజు వరకు లేదు. అత్తకు, కోడలు ఇద్దరికీ ఇస్తామన్నారు. రేవంత్ రెడ్డివి అన్నీ గజినీకాంత్ మాటలు.. ఇంటికొక మహిళకు రేవంత్ రెడ్డి రూ. 44 వేల బాకీ పడిండు. రూ. 44000 ఇచ్చినంకనే కాంగ్రెస్ వాళ్ళు ఎవరైనా ఓటు అడగాలన్నారు. 100 రోజుల్లో ఇస్తామని చెప్పి 700 రోజులైనా ఇప్పటివరకు ఒక్క హామీ నెరవేర్చలేదు. మొదటి క్యాబినెట్‌లోనే 6 గ్యారంటీలకు చట్టబద్ధత తెస్తామన్నారు 30 క్యాబినెట్‌లైనా ఊసే లేదు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీల అమలు గురించి ఎవరైనా అడుగు తారేమో అని రాహుల్ గాంధీ తెలంగాణ ముఖం చూడట్లేదు. రేవంత్ రెడ్డిని ఎవడు నమ్మిటట్టు లేడని రాహుల్ గాంధీ వచ్చి మాటిచ్చాడు. 4,000 పెన్షన్ ఇప్పిచ్చే గ్యారెంటీ నాది అన్నాడు రాహుల్ గాంధీ. వందరోజుల్లో హామీలు అమలు చేస్తామన్నావు ఏమైంది. ఢిల్లీకి మూటలు కట్టడానికి, కాంట్రాక్టర్ల దగ్గర కమిషన్లు తీసుకోవడానికి, బీహార్ ఎన్నికలకు పంపడానికి పైసలు ఉన్నాయి గాని.. ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేయడానికి పైసలు లేవు. గోదారి నీళ్లు కాళేశ్వరం ద్వారా కాలువల్లో పారుతుంటే కళ్ళుండి చూడలేని కబోదులు కాంగ్రెస్ నాయకులు. కాంగ్రెస్ ప్రజలను ఇంత దగా చేస్తుందని, ఇంత మోసం చేస్తుందని ప్రజలకు వివరించాలి అని హరీశ్‌రావు చెప్పారు.

# బాధ్యతలు స్వీకరించిన సివి ఆనంద్

**హైదరాబాద్,/సెప్టెంబర్ 30ప్రజావినికిడి** రాష్ట్ర హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సీ.వీ ఆనంద్ మంగళవారం సచివాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవలి బదిలీల్లో ఆయనను నగర పోలీస్ కమిషనర్ బాధ్యతల నుంచి తప్పించి ప్రమోషన్ ఇచ్చారు. నగర్ పోలీస్ కమిషనర్‌గా సజ్జన్నార్ నియమితులయ్యారు.

## పూర్వోదయ పథకం కింద

# ఏపీకి నిధులు కేటాయించండి

తన ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన నేడు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమై ఈ మేరకు ఒక వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల సమగ్రాభివృద్ధికి ఈ నిధులే కీలకమని ఆయన నొక్కిచెప్పారు.దేశంలోని తూర్పు ప్రాంతాల్లో ఉన్న రాష్ట్రాల సమగ్ర అభివృద్ధి కోసం పూర్వోదయ పథకానికి శ్రీకారం చుట్టిన నేపథ్యంలో ఏపీపై దృష్టి పెట్టాలని సీఎం విజ్ఞప్తి చేశారు. పూర్వోదయ పథకంలో భాగంగా బీహార్, జార?ండ్, పశ్చిమబెంగాల్, ఒడిశా రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌ను ఎంపిక చేశారు. పూర్వోదయ నిధులతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్టు కేంద్ర ఆర్థిక మంత్రికి ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. రాయలసీమలో హార్టికల్చర్, ఉత్తరాంధ్రలో కాఫీ పంట ఉత్పత్తులు, జీడి, కొబ్బరి తోటలు, కోస్తాంధ్రలో ఆక్వా కల్చర్‌ను ప్రోత్సహించేలా ప్రణాళికలు రూపొందించినట్లు సీఎం తన విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు. ఈ రంగాల్లో చేపట్టే ప్రాజెక్టులకు కేంద్రం పూర్వోదయ పథకంలో నిధులు కేటాయిస్తే మంచి ఫలితాలు వస్తాయని వివరించారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో ఎకనమిక్ డెవలప్మెంట్ కు పూర్వోదయ పథకం అమలు ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. వెనుక బడిన ప్రాంతాల ఆర్థిక అభివృద్ధికి దోహదం చేసేలా ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించాలని సీఎం చంద్రబాబు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్ ను కోరారు. అనంతరం







కేంద్ర జలశక్తి శాఖామంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. పోలవరం పనుల పురోగతిని గురించి కేంద్రమంత్రికి సీఎం వివరించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. సమావేశంలో అమరావతి రాజధాని నిర్మాణానికి నిధులు, పోలవరం ప్రాజెక్ట్‌పై చర్చించినట్లు సమాచారం. ఏపీలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అమిత్ షాకు చంద్రబాబు వివరించారు. సమారు 40 నిమిషాలపాటు సమావేశం కొనసాగింది. రాష్ట్రానికి ఆర్థిక సాయం సహా పలు అంశాలపై ఆయనతో చర్చించారు. ఏపీకి అండగా నిలుస్తున్న కేంద్ర ప్రభుత్వానికి సీఎం ధన్యవాదాలు తెలిపారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలో ధ్వంసమైన ఆర్థికవ్యవస్థను కేంద్రం అండతో పునరుద్ధరిస్తున్నామని అమిత్‌షాకు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తరఫున మరింత సహకారం అందించాలని చంద్రబాబు కోరారు. సీఎంతో పాటు భేటీకి కేంద్ర మంత్రుల రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని హాజరయ్యారు. అంతకుముందు జలవనరుల శాఖ మంత్రి సిఆర్ పాటిల్‌తో భేటీ అయ్యారు. వివిధ ప్రాజెక్టులపై చర్చించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు. విశాఖలో నవంబర్ 14, 15 తేదీల్లో సీఐఐతో కలిసి నిర్వహించనున్న సీఐఐ సదస్సుకు పారిశ్రామిక వేత్తలను వీరు ఆహ్వానం పలుకుతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు భేటీ అయ్యారు. పూర్వోదయ పథకం కింద ఏపీకి ఆర్థికసాయం కోరారు. పూర్వోదయ నిధులతో ఏపీలోని పలు ప్రాంతాల అభివృద్ధి కోసం.. ప్రణాళికలు రూపొందించినట్లు నిర్మలా సీతారామన్‌కు చంద్రబాబు తెలిపారు. అనంతరం సీఐఐ ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్తలతో జరిగిన సీఐఐ సదస్సులో చంద్రబాబు పాల్గొని మాట్లాడారు. లాజిస్టిక్స్, డీప్ టెక్నాలజీ, ప్రాడెక్టు పర్ఫెక్షన్ లాంటి కీలకమైన లక్ష్యాలను పెట్టుకున్నామని వివరించారు. సమీకృత అభివృద్ధి అనేది ఇప్పుడు ఓ నినాదం.. పీ-4 ద్వారా సమీకృత అభివృద్ధి సాధ్యం అవుతుందని చంద్రబాబు స్పష్టం చేశారు.

# ధాన్యం సేకరణకు భారీ లక్ష్యం

(మొదటి పేజి తరువాయి)

అయితే 1.67 ఎల్ఎంటిల వరి (1.13 ఎల్ఎంటిల బియ్యానికి సమానం) బాయిల్డ్ రైస్ మిల్లర్ల వద్ద ఉంది. లభ్యతను బట్టి ముడి, బాయిల్డ్ రైస్ రెండింటినీ డెలివరీ చేయడానికి అనుమతి ఇవ్వాలని, బాయిల్డ్ రైస్ లక్ష్యాన్ని రబీ సీజన్‌కు మార్చాలని మేము కేంద్రాన్ని అభ్యర్థిస్తున్నాము' అని ఆయన వివరించారు. సెప్టెంబర్ చివరి నాటికి ఖరీఫ్ 2024-25 నుండి 5.44 ఎల్ఎంటిల సిఎంఆర్, రబీ 2024-25 నుండి 14.92 ఎల్ఎంటిల సిఎంఆర్ పంపిణీ చేయలేదని ఆయన అన్నారు దీని ఫలితంగా మిల్లర్లు కార్యకలాపాలను నిలిపివేయగా, పని లేకపోవడం వల్ల కార్మికులు రైస్ మిల్లులను వదిలి వెళ్ళాల్సి వచిందన్నారు. రాష్ట్రంలోని 22.61 ఎల్ఎంటిల మొత్తం ఎఫ్‌సిఐ నిల్వ సామర్థ్యంలో, 21.72 ఎల్ఎంటిలు ఇప్పటికే నిండి ఉన్నాయని, కేవలం 0.89 ఎల్ఎంటిలు మాత్రమే ఖాళీగా ఉన్నాయని తెలంగాణలోని ఎఫ్‌సిఐ గోడౌన్లు నిండిపోయాయి. దయచేసి గోడౌన్లను ఖాళీ చేయడానికి నెలకు కనీసం 300 ప్రత్యేక రేక్‌లను (రైళ్లు) ఇవ్వండి, తద్వారా తదుపరి పంటను సౌకర్యవంతంగా ఉంచుకోవచ్చునని ఆయన అన్నారు. అదనపు నిల్వ స్థలాన్ని లీజుకు ఇవ్వమని మేము ఎఫ్‌సిఐని కోరాం. అలాగే కెఎంఎస్ 2025-26 కోసం తెలంగాణ సేకరణ లక్ష్యాన్ని పెంచాలని కోరామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. 2025 సెప్టెంబర్ 1న జరిగిన ఆహార కార్యదర్శుల సమావేశంలో, భారత ప్రభుత్వం 2025 సెప్టెంబర్ 30 మరియు 2026 జూన్ 15 మధ్య 36 ఎల్ఎంటిల బియ్యం (53.73 ఎల్ఎంటిల వరికి సమానం) సేకరణకు ఆమోదం తెలిపిందని. అయితే, తెలంగాణ 148.30 ఎల్ఎంటిల వరి పంటను పండించగలదని అంచనా వేసిందని కానీ ఈ ఖరీఫ్ పంటలో మరో 10 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాలని కోరుతున్నామన్నారు. లక్ష్యాన్ని 80 లక్షల మెట్రిక్ టన్నుల వరికి సమానమైన 53.60 లక్షల మెట్రిక్ టన్నుల సేకరించాలని, లేకుంటే లక్షలాది మంది రైతులు ధాన్యం అమ్మకాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు' అని ఆయన అన్నారు. గత రబీ సీజన్‌లో తెలంగాణ 74 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించగా, కేంద్రం 53 లక్షల మెట్రిక్ టన్నులను మాత్రమే ఆమోదించింది. 'ఇప్పటికే సేకరించిన రబీ పంట నుండి మరో 10 లక్షల మెట్రిక్ టన్నులు తీసుకోవాలని, సేకరణ గడువును అక్టోబర్ 31 నుండి జనవరి 31, 2026 వరకు పొడిగించాలని కోరారు. అదనపు లిఫ్టింగ్, నిల్వను ఏర్పాటు చేయకపోతే, సజావుగా కొనుగోళ్లు జరగడం సాధ్యం కాదని మార్కెట్‌ను స్థిరీకరించడానికి, అమ్మకాల ఇబ్బందులను నివారించడానికి, రైతుల సంక్షేమాన్ని కాపాడటానికి డెలివరీ నిబంధనలను సవరించడం, నిల్వ స్థలాన్ని సృష్టించడం, కొనుగోళ్ల లక్ష్యాలను పెంచడం చాలా అవసరం అని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.తెలంగాణ తన కేటాయించిన కొనుగోళ్ల లక్ష్యాలను నిరంతరం అధిగమించిందని 7,000 కంటే ఎక్కువ కొనుగోలు కేంద్రాలు, పటిష్టమైన మిల్లింగ్ సామర్థ్యం , రవాణా, నిల్వ మౌలిక సదుపాయాలను కేంద్రం మద్దతుతో కొనసాగుతోందన్నారు.

# దేశం గర్వపడేలా ఆడావు

(మొదటి పేజి తరువాయి)

ఆసియా కప్‌లో భారత్‌ను విజేతగా నిలపడంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, దేశం గర్వపడే ఇన్నింగ్స్ ఆడావని తిలక్ వర్మను రేవంత్ రెడ్డి అభినందించారు. క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి, తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (శాట్జ్) చైర్మెన్ శివసేనా రెడ్డి, శాట్జ్ ఎండీ సోనిబాలా దేవి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

### క్రీడాభివృద్ధిలో భాగం కావాలి

ఆసియా కప్ ఫైనల్లో ఎంతో ఒత్తిడిలో అత్యుత్తమ ప్రదర్శన చేసిన తిలక్ వర్మ.. ఛేదనలో ఒత్తిడిని జయిస్తూ సాధించిన ఇన్నింగ్స్ విశేషాలను సీఎం రేవంత్ రెడ్డితో పంచుకున్నాడు. తెలంగాణ క్రీడాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా తిలక్ వర్మను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ' తెలంగాణను దేశంలో నం.1 స్పోర్ట్స్ హబ్‌గా రూపుదిద్దాలి. అందుకు ఇప్పటికే తెలంగాణ స్పోర్ట్స్ హబ్ బోర్డును ఏర్పాటు చేశాం. క్రికెట్‌తో పాటు ఇతర క్రీడలను అభివృద్ధి చేసేందుకు అవసరమైన సూచనల చేయటంతో పాటు ఆలోచనలను స్పోర్ట్స్ హబ్‌తో పంచుకోవాలి. క్రీడాశాఖ మంత్రి శ్రీహరి మాజీ రంజీ క్రికెటర్. శాట్జ్ చైర్మెన్ యువజన నాయకుడు, ఔత్సాహిక క్రీడాకారుడు. స్పోర్ట్స్‌లో తెలంగాణను అగ్రగామిగా నిలిపేందుకు యంగ్ టీమ్ పట్టుదలతో పని చేస్తోంది. ఈ ప్రయాణంలో నువ్వు కూడా భాగం కావాలి' అని తిలక్ వర్మతో సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

### ఎన్నికల కోడ్ ఉందని..!

భారత జట్టు ఆసియా కప్ విజయంలో కీలక పాత్ర పోషించిన తిలక్ వర్మకు రాష్ట్ర ప్రభుత్వం భారీ నగదు బహుమతితో పాటు గ్రూప్-1 స్థాయి ఉద్యోగం ప్రకటిస్తుందని అందరూ అనుకున్నారు. స్థానిక



సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌తో సోమవారం నుంచే రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. దీంతో నగదు ప్రోత్సాహకం, ప్రభుత్వ ఉద్యోగంపై ఎటువంటి ప్రకటన చేయలేదని తెలుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలు ముగిసిన తర్వాత తిలక్ వర్మకు నగదు ప్రోత్సాహకంతో పాటు ప్రభుత్వ ఉద్యోగంపై సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది.

# ట్యాంక్‌బండ్‌పై ఘనంగా సద్దుల బతుకమ్మ

### ఆకట్టుకున్న మహిళల బతుకమ్మ ప్రదర్శన
### హాజరైన మంత్రులు కొండా సురేఖ, పొన్నం తదితరులు

**హైదరాబాద్ /సెప్టెంబర్ 30ప్రజావినికిడి** సద్దుల బతుకమ్మ వవేడుకలు ఘనంగా జరిగాయి. బతుకమ్మ పండుగ చివరి రోజు కావడంతో.. భాగ్యనగరం అంగరంగ వైభవంగా ముస్తాబైంది. ఈ నేపథ్యంలో ట్యాంక్‌బండ్‌పై నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. మహిళలు రంగురంగుల పువ్వులతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. బతుకమ్మ చుట్టూ.. చప్పట్లు కొడుతూ, పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సందడి చేశారు. తొమ్మిది రోజులు జరిగే... బతుకమ్మ పండుగలో రోజుకో ప్రత్యేకత ఉంటుంది. సంస్కృతి సాంప్రదాయాలకు



పట్టుకొమ్మగా నిలిచే బతకమ్మ పండుగలో మంగళవారం చివరి ఘట్టమైన సద్దుల బతుకమ్మ. ఈ బతుకమ్మ పండుగ స్త్రీ అస్తిత్వానికి ప్రతీకగా నిలుస్తుంది. ఈ క్రమంలో బతుకమ్మ వేడుకల ముగింపు కార్యక్రమం హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై ఘనంగా జరిగింది. అమర వీరుల స్మారకం నుంచి ట్యాంక్ బండ్ వద్ద బతుకమ్మ ఘాట్ వరకు దాదాపు 700 బతుకమ్మలతో మహిళలు ప్రదర్శన నిర్వహించారు. మంత్రి కొండా సురేఖ, టూరిజం కార్పొరేషన్ ఎండీ క్రాంతి, సంగీత నాటక అకాడమీ ఛైర్మన్ అలేఖ్య పుంజాల, మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారధ, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, సాంస్కృతిక సారధి ఛైర్‌పర్సన్ విమలక్క, డిప్యూటీ మేయర్ శ్రీలత తదితరులు.. బతుకమ్మ పాటలకు మహిళలతో కలిసి నృత్యం చేశారు. పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ తదితరులు కార్యక్రమానికి హాజరయ్యారు. వేడుకల్లో భాగంగా సచివాలయంపై 3డీ మ్యాప్ లేజర్ షో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... బతుకమ్మ వేడుకలకు గిన్నిస్ రికార్డులు వచ్చేలా ప్రభుత్వం కృషి చేసిందన్నారు. కొంతమంది గతంలో బతుకమ్మ వేడుకల్లో డిస్కో డ్యాన్స్‌లు ఆడేవాళ్లు. డిస్కో డ్యాన్స్‌ల సంప్రదాయం ఇప్పుడు లేదు. పూర్వీకులు మనకు అందించిన సంప్రదాయాలను కొనసాగిద్దాం అని పేర్కొన్నారు.

## లైఫ్ ఇన్సూరెన్స్ ని ప్రతి ఒక్కరూ చేసుకోవాలి



**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):** కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని తగ్గించడంతో ప్రతి ఒక్కరూ లైఫ్ ఇన్సూరెన్స్ ని చేసుకోవాలని హైదరాబాద్ సిటీ బ్రాంచ్ టు లియాఫీ ప్రెసిడెంట్స్ చింతల వెంకటరెడ్డి, హైదరాబాద్ డివిజన్ న్యాయవాది విరివింటి మురళీకృష్ణ అన్నారు. బషీర్ బాగ్ బ్రాంచ్ కార్యాలయంలో బతుకమ్మ సంబురాలను ఉద్యోగులు ఆట పాటలతో ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,గత పదిహేనేండ్ల నుండి కేంద్ర ప్రభుత్వంతో జీఎస్టీపై లియాఫీ పోరాటం చేసిందని గుర్తు చేశారు.నేడు జీఎస్టీని తీసివేయడంతో పాలసీ దారునికి సులువుగా మారుతుందన్నారు. ఏజంట్లు ఉంటేనే ఎల్ఐసీ ఉంటుందన్నారు. ఏజెంట్లు వల్లనే ఉద్యోగులున్నారని కొనియాడారు.ప్రతి ఒక్కరికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ సయ్యద్ గఫర్, ట్రెజరర్ వై.మహేందర్ రెడ్డి,ముఖ్య సలహాదారు అలీఖాన్, ఛైర్పర్సన్ కుసుమ కుమారి,హైదరాబాద్ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ పీ.తిరుపతి రావు,వైస్ ప్రెసిడెంట్ ఎస్సీ జోన్ వీ.సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కేశంపేట పోలీస్ స్టేషన్ లో క్రైమ్ రికార్డుల ను పరిశీలించిన శంషాబాద్ డీసీపీ రాజేష్..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**శంషాబాద్ డీసీపీ బి.రాజేష్ 2025 సంవత్సరానికి సంబంధించిన క్రైమ్ రికార్డులు,పరిపాలనా అంశాల సమీక్ష నిమిత్తం కేశంపేట పోలీస్ స్టేషన్ను సందర్శించారు.
ఈ సందర్భంగా స్టేషన్లోని కేసు రికార్డులు,పెండింగ్ విచారణలను పరిశీలించిన శంషాబాద్ డీసీపీ రాజేష్,వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందికి ఆదేశించారు.ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా కృషి చేయాలని సూచించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎం.సి.సి.)నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని,ఎన్నికల సమయంలో చట్టం-సమాధాన పరిస్థితులు సజావుగా కొనసాగేందుకు ప్రత్యేక పహారా,ఇంటెలిజెన్స్ సేకరణ,బలగాల వినియోగంపై తగిన చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో షాద్నగర్ ఏసీపీ ఎస్.లక్ష్మీనారాయణ పాల్గొని,సంబంధిత అంశాలపై డీసీపీతో చర్చించారు.పోలీస్ సిబ్బంది కృషిని అభినందించిన డీసీపీ,ప్రజా సేవలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించి,చట్టాన్ని సమానంగా అమలు చేయాలని స్పష్టం చేశారు.

# కేపీ నాయకత్వంలోనే జర్నలిస్టులకు న్యాయం..

### ఘనంగా సన్మానించిన ఎస్బి బాలు,శంకర్,జగన్

### టీడబ్ల్యూజేఎఫ్ డివిజన్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ తదితర జర్నలిస్టులు..





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఖాజా పాషా నాయకత్వంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి మార్గం దక్కుతుందని జర్నలిస్టులు ఎస్బీ బాలు,శంకర్,జగన్ అన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ డివిజన్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులైన ఖాజాపాషా కేపి నీ కలిసి పూలమాలలు, శాలువాతో సత్కరించారు. జర్నలిస్టుల వృత్తిలో బాగంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ, ఆ సమస్యలకు సరైన పరిష్కార మార్గాలు చూపగలిగిన సమర్థవంతమైన నాయకుడు ఖాజా పాషా అని సహా జర్నలిస్టులు అన్నారు. మీడియా బలపడితేనే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందనీ, సమాజానికి వెలుగునిచ్చే మీడియా అభివృద్ధి చెందితేనే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందని, అందుకు ఖాజాపాషా లాంటి వ్యక్తి నాయకత్వం తప్పనిసరిగా కావాలని అన్నారు.రాబోయే రోజులలో జర్నలిస్టుల సమస్యలపై ప్రమాద భీమా,వైద్యం,విద్య, భద్రత వంటి సదుపాయాలు కల్పించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార మార్గం చూపాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ డివిజన్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, జర్నలిస్టు ఎస్బి బాలు, నర్సింహ రెడ్డి,శ్రీశైలం, శంకర్,జగన్ తదితరులు పాల్గొన్నారు.

## 190 జీఓ హర్షణీయం శాశ్వత స్థానిక ప్రతిపాదికన చేయండి..

### ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ కు వినతి పత్రం అందజేసిన

### (టీఆర్ టీఎఫ్ )జనరల్ సెక్రెటరీ మునగాల సతీష్ కుమార్.. ఉపాధ్యాయులు..

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**జీవో 317తో డిస్లోకేట్ అయిన ఉపాధ్యాయులకు జీవో 190 ద్వారా ఉపశమనంతో అయ్యిందని మరికొన్ని సమస్యలతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్కు వినతి పత్రం అందజేసిన ఉపాధ్యాయులు.తెలంగాణ ప్రభుత్వం జీవో 317 అమలుతో స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు ఉపశమనం కల్పించేందుకు జీవో 190ని జారీ చేసినందుకు ఉపాధ్యాయ సంఘాలు కృతజ్ఞతలు తెలిపాయి.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ నాయకులు షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ను కలిసి వినతిపత్రం సమర్పించారు.
ఉపాధ్యాయ సంఘాల వాదన
ఫెడరేషన్ నాయకులు మాట్లాడుతూ,జీవో 190 ద్వారా డిస్లోకేట్ అయిన ఉపాధ్యాయులకు మూడేళ్లపాటు డిప్యూటేషన్ అవకాశం కల్పించడం స్వాగతించదగిన చర్య అని అన్నారు.అయితే,ఇంకా పలు అంశాల్లో అన్యాయం జరుగుతోందని,వాటిని



సవరించాలని కోరారు.

**ఉపాధ్యాయుల ప్రధాన డిమాండ్లు**
స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు ఉపశమనం జీవో 190 పరిధిలో స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులను కూడా పరిగణనలోకి తీసుకోవాలి.
శాశ్వత బదిలీ అవకాశం డిప్యూటేషన్పై వెళ్లిన ఉపాధ్యాయులు తమ స్వజిల్లాలకు శాశ్వతంగా చేరే అవకాశం కల్పించాలి.10వ షెడ్యూల్లో ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులు అర్హులు కాదన్న నిబంధనను రద్దు చేయాలి.పిఎస్ హెచ్ఎం పోస్టులకు సమాన అవకాశం పి హెచ్ ఎం స్ పోస్టులు ప్రమోషన్ ద్వారా నింపబడుతున్నందున,వీరిని ఎస్ ఈ టీ లతో సమానంగా పరిగణించి బదిలీలలో అవకాశం కల్పించాలి.పండిట్,పి ఈ టీ పోస్టుల అప్గ్రేడ్ అయిన పండిట్,పోస్టులలో పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు తమ స్వజిల్లాలకు చేరేలా సవరణలు చేయాలి.డీ ఈ ఓ పూల్లోని ఖాళీలను ఓపెన్ చేసి, డిస్లోకేట్ అయిన ఉపాధ్యాయులకు ఉపశమనం కల్పించాలి.వినతిపత్రం స్వీకరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,ఉపాధ్యాయుల సమస్యలను పూర్తిగా అర్థం చేసుకున్నామని,వీటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.జీవో 190 ఒక ముందడుగు అయినప్పటికీ, ఉపాధ్యాయులు విజ్ఞప్తి చేశారు.

## ఎలికట్ట భవాని మాత దేవాలయంలో ఎమ్మెల్యే పూజలు

### దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు - భవాని మాత అమ్మవారి పల్లకిని మోసిన ఎమ్మెల్యే శంకర్..

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**లోకాలను కాచే తల్లి అమ్మలగన్న అమ్మ భవాని మాత అని ఈ దసరా సందర్భంగా ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆ తల్లి దీవెనలతో వెలుగులు నింపాలని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని భవాని మాత ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా అమ్మవారి పల్లకి సేవలో పాత్రులయ్యారు.ఈ సందర్భంగా దేవస్థానం కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,భవాని మాత దేవాలయంలో దేవి ఉత్సవాల సందర్భంగా జరుగుతున్న అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎంతో ఆహ్లాదకరంగా ఉన్నాయని అమ్మవారి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలని ఎమ్మెల్యే కోరారు. ఆలయ అభివృద్ధి ఈ ప్రాంత ఆధ్యాత్మిక అభివృద్ధి కోసం పర్యాటక ప్రాంతం



అభివృద్ధి కోసం ప్రభుత్వం ధనవంతు కృషి చేస్తుందని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడి రాజు నేతలుశ్రీకాంత్ రెడ్డి,బాలరాజ్ గౌడ్, అగ్గనూర్ బస్వ%శ్%,చెంది తిరుపతి రెడ్డి,కృష్ణ రెడ్డి,కె కె కృష్ణ,చంద్ర శేఖర్,సత్యనారాయణ రెడ్డి,శ్రీను నాయక్,నెహ్రూ నాయక్, సత్యనారాయణ రెడ్డి, శ్రీశైలం,శ్రీపాద్ రెడ్డి,కృపాడ్ రెడ్డి, రాజు,మాణిక్యం రాజు,బద్ద నర్సిం మా తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ అమలు,కార్యాచరణ ప్రణాళిక పై నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు,ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు తదితర అంశాల పై హైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసంలో నిర్వహించిన సమావేశంలో షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు.ఈ



సమావేశంలో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,మంత్రులు కొండా సురేఖ,వాకిటి శ్రీహరి, ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు,సీనియర్ నాయకులు వి.హనుమంతరావు,రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,ఆది శ్రీనివాస్,మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు,ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాల పై చర్చించారు.

# 5వ తేదీలోగా అభ్యర్థుల జాబితా

హైదరాబాద్ :/**సెప్టెంబర్ 30ప్రజావినికిడి**
స్థానిక సంస్థల ఎన్నికలను ఆషామాషీగా తీసుకోరాదని, ప్రతిష్టాత్మకంగా తీసుకుని మెజారిటీ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించే బాధ్యత తీసుకోవాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మంత్రులకు సూచించారు. పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థుల జాబితా సిద్ధం చేయడంతోనే సరిపోదని వారిని గెలిపించే బాధ్యతనూ తీసుకోవాలని అన్నారు. మంగళవారం రాత్రి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన నివాసం నుంచి మంత్రులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసంలో పిసిసి చీఫ్ బి.మహేష్ కుమార్ గౌడ్ తదితరులు ముఖ్యమంత్రితో మాట్లాడారు. ఈ సందర్భం గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మంత్రులపై బాధ్యత పెట్టారు. ఎన్నికల్లో పార్టీ తరపున పోటీ చేసేందుకు ఒక్కో జెడ్పిటిసి స్థానానికి ముగ్గురి పేర్లతో జాబితా సిద్ధం చేసి, అక్టోబర్ ఐదవ తేదీలోగా పిసిసి చీఫ్కు అందజేయాలని ఆ యన సూచించారు.తమిళనాడు



తరహాలోనే తెలంగాణాలోనూ బిసి రిజర్వేషన్లు అమలవుతాయని బిసి నేతలు స్పష్టం చేశారు. రాష్ట్రపతి వద్ద ఉన్న పెండింగ్ బిల్లులు మూడు నెలలకు మించి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసుకోవచ్చని తమిళనాడులో ఇటీవల కోర్టు తీర్పు ఉన్న నేపథ్యంలో తెలంగాణలో కూడా అదే తరహాలో రిజర్వేషన్లు అమలు అవుతాయని పేర్కొన్నారు. మంత్రి పొన్నం నివాసంలో బిసి నేతల కీలక సమావేశం మంగళవారం జరిగింది. రిజర్వేషన్ల కేసులో ఇంప్లీడ్ కావాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, సీనియర్ నాయకులు వి. హనుమంతరావు, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ విప్లు ఆది శ్రీనివాస్, బిర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు ఈర్లపల్లి శంకరయ్య, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, మినరల్స్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు తదితర అంశాలపై వీరంతా చర్చించారు. అలాగే న్యాయపరమైన అంశాల్లో రిజర్వేషన్లపై ఎలా ముందుకు వెళ్ళాలో కూడా సమావేశంలో చర్చించారు. ఈ నెల 8న కోర్టులో రిజర్వేషన్ల అంశంపై గెలిచి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలకు వెళ్తున్నామని స్పష్టం చేశారు.

## ప్రేమ్నాథ్ గౌడ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ పండుగ

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** సరూర్నగర్ చెరువు కట్టపై గత 30 సంవత్సరాలుగా ప్రేమ్నాథ్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సద్దుల బతుకమ్మ పండుగ అంగరంగ వైభవంగా నిర్వహించారు. గత 22 సంవత్సరాలుగా మన కోదండరాం నగర్ కాలనీకి వాసులు సమ్ము పద్మ సంపత్ మొదటి బహుమతి అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏసిపి కృష్ణయ్య, సిఐ సైదిరెడ్డి, రెడ్డి బ్రదర్స్ అధినేత ప్రకాష్ రెడ్డి, మాజీ



అధ్యక్షులు బిచ్చినపల్లి వెంకటేశ్వరరావు, చైతన్య ,శ్రవణ్ గౌడ్, జ్ఞానేశ్వర్ రావుశ్రవణ్, నాగిరెడ్డి సుధీర్,ఆంజనేయులు పాల్గొన్నారు. విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# మేమేమైనా లంగలమా.. దొంగలమా..?

**ఎమ్మెల్యే కార్యాలయం అద్దాలు పగలగొట్టామా..? కుర్చీలు విరగ్గొట్టామా..?**

**గల్లా పట్టి ఈడ్చుకెళ్ళి కొడతారా..**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య ఆగ్రహం**

**పోలీసులు కాంగ్రెస్ కండువాలు కప్పుకోండి**

**ధర్నాలు, ఆందోళనలు చేసే శంకర్ ఎమ్మెల్యే అయ్యాడనీ మరిచారా..?**

**పోలీసులపై డిజిపికి ఫిర్యాదు చేస్తాం**

**షాద్ నగర్ పోలీసులు అక్రమ కేసు బనాయించారు**

**ప్రశ్నిస్తూనే ఉంటాం..అక్రమ కేసులకు భయపడము**

**ప్రశాంత్ కు అండగా షాద్ నగర్,కొందుర్గు,చౌదరిగుడ, కేశంపేట,కొత్తూరు బిజెపి నాయకులు**

**ప్రజావినికిడి ,(షాద్ నగర్):**మేమేమైనా లంగలమా.. దొంగలమా..? న్యాయం కోసం ఆందోళన చేపడితే గల్లా పట్టి ఈడ్చుకెళ్ళి కొడతారా..? తాము ఎమ్మెల్యే కార్యాలయ అద్దాలు పగలగొట్టలేదు. కుర్చీలు విరగొట్టలేదు. మీరు పోలీసులా..? లేక కాంగ్రెస్ కండువా కప్పుకున్న ఖాకీలా అంటూ షాద్ నగర్ నియోజకవర్గ బిజెపి నాయకులు ప్రశ్నిస్తున్నారు. బిజెపి కార్యకర్త పి. ప్రశాంత్ తోపాటు 14 మందిపై షాద్ నగర్ పోలీసులు కేసు నమోదు చేయడాన్ని తప్పుపడుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య ఆధ్వర్యంలో మీడియా సమావేశాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా
బాధితుడు పి ప్రశాంత్,కొందుర్గు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి,షాద్ నగర్ పట్టణ అధ్యక్షుడు హరి భూషణ్ పటేల్,చౌదరి గూడ అధ్యక్షులు రాజు,కేశంపేట మండల అధ్యక్షురాలు రోల్ల రాధిక గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ నరసింహ యాదవ్,పసుపుల ప్రశాంత్ తదితరులు మీడియాతో మాట్లాడారు. అందె బాబయ్య మాట్లాడుతూ,ఒక ప్రతిపక్ష హోదాలో తాము ప్రభుత్వ ఉదాసీనతను ప్రశ్నించడం తమ హక్కుని బాబయ్య అన్నారు. అయితే గతంలో ఇదే బ్రిడ్జి నిర్మాణం కోసం ఆనాడు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న ప్రస్తుత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆందోళనలు ధర్నాలు చేశారని ఆ తర్వాత అధికారంలోకి ఆయన స్వయంగా వచ్చినందుకు తమ పరిస్థితి అర్థం చేసుకుంటాడని తమ కార్యకర్త పసుపుల ప్రశాంత్ ఇటీవలే వాగు ఉధృతికి కొట్టుకుపోయిన దస్తగిరి లింగం కుటుంబానికి న్యాయం చేసేందుకు శవంతో ఆందోళన చేపట్టాడని గుర్తు చేశారు. నిరసన తెలిపే హక్కు తమకు లేదా అని ప్రశ్నించారు. మృతుడు దస్తగిరి లింగానికి ఒక భార్య ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారని అతను అకస్మాత్తుగా చనిపోవడంతో ఆ కుటుంబం వీధిన పడుతుందని భావించి అతని శవంతో న్యాయం కోసం రాస్తారోకోకు దిగినట్లుగా చెప్పారు. దీనిని మానవతా దృక్పథంతో చూడాలే తప్ప పార్టీలపరంగా కాదని అన్నారు. ఎన్ని ధర్నాలు





ఆందోళనలు చేస్తే శంకర్ ఎమ్మెల్యే అయ్యాడు తెలియదా అని ప్రశ్నించారు. మీరు ధర్నాలు ఆందోళనలు నిరసనలు చేస్తే తప్పు కానప్పుడు ప్రశాంత్ నిరసన వ్యక్తం చేస్తే తప్పు ఎలా అవుతుందని ప్రశ్నించారు. పోలీసులు అతిగా ప్రవర్తిస్తున్నారని వాళ్లు కాంగ్రెస్ కండువాలు వేసుకోవాలని అందే బాబయ్య తదితరులు ఘాటుగా వారి తీరును హెచ్చరించారు. పట్టణ సిఐ తమ కార్యకర్త ప్రశాంత్ ను లాఠీచార్జ్ చేశారని ఇది సమంజసం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తల ఆలోచిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### నిరసన తెలిపితే కేసులా.. ఆందోళన చేస్తే అరెస్టులా..!

అన్యాయం జరిగినప్పుడు న్యాయం కోసం ప్రతిపక్ష హోదాలో ప్రశ్నిస్తున్న బిజెపి పార్టీ నాయకులు నిరసన తెలిపితే కేసులు, ఆందోళన చేస్తే అరెస్టులకు పాల్పడుతున్నారని
కొందుర్గు మండల పార్టీ అధ్యక్షుడు చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు హరి భూషణ్ పటేల్, కేశంపేట అధ్యక్షురాలు రాధిక,చౌదరిగుడ అధ్యక్షుడు రాజు తదితరులు మీడియా ముందు ప్రశ్నించారు. ఎమ్మెల్యే వీళ్ళపల్లి శంకర్ కార్యాలయ అద్దాలను ఎవరు పగలగొట్టలేదని ఇంకెవరు ఫర్నిచర్ ను ధ్వంసం చేయలేదని మరి పోలీసులు ఎందుకు లాఠీ ఛార్జ్ చేశారని ప్రశ్నించారు. అన్యాయం జరిగినప్పుడు బాధితుల పక్షాన నిలబడి న్యాయం కోసం ప్రశ్నించకూడదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను మీడియా సమావేశంలో ప్రశ్నించారు. ఆనాడు అధికారంలో లేనప్పుడు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు ప్రస్తుత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బ్రిడ్జి నిర్మాణం కోసం రాస్తారోకో ధర్నాలు చేయలేదా అని ప్రశ్నించారు. ఎక్కడితే గాని దొక్కాదని దస్తగిరి లింగం విషయంలో న్యాయం కోసం శవంతో ఆందోళన చేపడుతున్న ప్రశాంత్ మరో 14 మందిపై అక్రమ కేసులు షాద్ నగర్ పోలీసులు బనాయించారని అన్నారు. పోలీసులకు ఇది సముచితం కాదని అక్రమ కేసులు బనాయించిన పోలీసులపై డీజీపీకి లిఖితపూర్వక ఫిర్యాదు చేస్తామని అదేవిధంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్ కు కూడా ఫిర్యాదు చేయబోతున్నట్లు తెలిపారు. బాధితుడు ప్రశాంత్ మాట్లాడుతూ,వంతెన నిర్మించక పోవడంతో ఎంతోమంది ఇప్పటివరకు వాగులో పడి మరణించారని మళ్ళీ భవిష్యత్తులో ఇలాంటివి జరగకూడదు అన్న కారణంగా తాను ఆందోళన చేశానని,అయితే పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తల వ్యవహరించి తనపై దాడి చేశారని పైగా అక్రమ కేసులు బనాయించాలని ప్రశాంత్ తెలిపారు. ఇది మంచి పద్ధతి కాదని తాను ఎలాంటి విధ్వంసాలకు పాల్పడలేదని న్యాయం కోసం అడగడానికి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వెళ్తే తనపై దాడి చేసి అక్రమ కేసు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇకపై ప్రశ్నిస్తూనే ఉంటామని భయపడే ప్రసక్తి లేదని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో బిజెపి కార్యకర్తలు మహేందర్,తిరుపతి,ముర్షద్,మురళి, మహేష్,పద్మ కృష్ణయ్య,జంబుల నరసింహ,గొల్ల రాజు, శ్రీను,కురుమయ్య, నరసింహ,తట్టేపల్లి నరసింహ,పాలాది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కంది కంటి ప్రేమ్ నాథ్‌గౌడ్ ఆధ్వర్యంలో

## సరూర్ నగర్ మినీ ట్యాంక్ బండ్ పై అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు







**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**సెప్టెంబర్ 30,తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ వేడుకల్లో భాగంగా తెలంగాణలో సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలిచే చివరి రోజు జరిగే సద్దుల బతుకమ్మ సంబురాలు సరూర్ నగర్ మినీ ట్యాంకుబండ్ పై అత్యంత వైభవంగా జరిగాయి. గడ్డి అన్నారం మాజీ కౌన్సిలర్ కందికంటి ప్రేమ్ నాథ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో రెడ్డి బ్రదర్స్ అధినేత ప్రకాష్ రెడ్డి,ఏసిపి కృష్ణయ్య,సిఐ సైదిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కందికంటి ప్రేమ్ నాథ్ గౌడ్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి సరూర్ నగర్ చెరువు కట్టపై సద్దుల బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం మహిళా మణులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి రంగురంగుల పూలతో అత్యంత భక్తి శ్రద్ధలతో బతుకమ్మలను అలంకరించి వేడుకలో పాల్గొని ఆటపాటలతో, ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. అనంతరం మొదటి బహుమతిని కోదండరాం నగర్ కాలనీవాసి సమ్మ సంపత్ పద్మ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిచ్చినపల్లి వెంకటేశ్వరరావు, చైతన్య, శ్రవణ్ గౌడ్, జ్ఞానేశ్వర్ రావు,శ్రవణ్, నాగిరెడ్డి,సుధీర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్ గుప్త..





**ప్రజావినికిడి,(నాగోల్):**
సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా నాగోల్ కో ఆపరేటివ్ కాలనీ అలాగే శ్రీనివాస్ ఆధ్వర్యంలో బండ్లగూడ కట్ట మైసమ్మ దేవాలయం వద్ద జరిగిన సంబరాల్లో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ అదేవిధంగా రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతికి, సంప్రదాయాలకు నిలువెత్తు రూపం.. ఆనందం,ఐక్యతల సమ్మేళనం,తెలంగాణ ఆడబిడ్డల పూల సంబురం బతుకమ్మ వేడుక అని ఆయన అన్నారు. ప్రకృతిని దేవతగా కొలిచే ఈ మహోన్నత వేడుక,మన తెలంగాణ ఆడబిడ్డల ఆత్మస్థైర్యానికి, గౌరవానికి చిహ్నం.. పచ్చని పొలాల గడ్డపై ప్రగతికి పూల బాటలు వేస్తూ,ప్రతి ఇంటిలో సంతోషం నింపాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు శరత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ లోని పలు గ్రామాలలో,కాలనీలలో

# అమ్మవారి మండపాల వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు

## పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..







**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
షాద్ నగర్ లోని నందిగామ,ఇన్మూల్ నార్వ,షాద్ నగర్ పట్టణంలోని నెహ్రూ, రాఘవేంద్ర,గంజి ,శ్రీనివాస కాలనిలో అమ్మవారి విగ్రహాల మండపం వద్ద దుర్గాదేవిగా దర్శనమిస్తున్న అమ్మవారికి ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డిని పలు మండపాల నిర్వాహకులు శాలువాలతో సన్మానించి ఘనంగా సత్కరించారు. ప్రత్యేక పూజ కార్యక్రమాల అనంతరం వేద పురోహితులు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డికి తీర్థప్రసాదాలు అందించి అమ్మవారి ఆశీర్వచనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి రాహు కేతువుల దోషాలు తొలగించే దుర్గాదేవి నవరాత్రుల్లో అతి ముఖ్యమైన అవతారమని,చిరకాల బాధల నుంచి ఉపశమనం పొందాలన్నా,దారిద్రం తొలగి ఐశ్వర్యాలతో తులతూగాలన్న, ఇహలోక పరలోక సుఖాలను పొందాలన్న దుర్గాష్టమి రోజున దుర్గాదేవి అమ్మవారికి పూజలు నిర్వహిస్తే శుభ ఫలితాలు ఉంటాయని,శక్తికి ప్రతీక అయిన అమ్మవారిని పూజిస్తే తన శక్తితో అందరికీ సుఖ సంతోషాలు ప్రసాదిస్తారని,ఆయురారోగ్యాలు కలగజేస్తుందని ఆకాంక్షించారు. కౌన్సిలర్లు ఈశ్వర్ రాజు, కానుగు అనంతయ్య, మానస యాదగిరి,జపల్లి కౌసల్య శంకర్,పిల్లి శారద శేఖర్ మాజీ కౌన్సిలర్ పాలమాకుల చెన్నయ్య, నాయకులు రేకొండ రవీందర్ రెడ్డి,వేణుగోపాల్, ఎర్ర అంజయ్య రామేశ్వర్ గౌడ్,బిలాల్, చింతలపల్లి రాజేందర్ రెడ్డి, అశోక్,ప్రభాకర్,సతీష్,రాజ రామేశ్వర్ రెడ్డి,ఏదిర శ్రీకాంత్ గౌడ్,యువసత లక్ష్మణ్,శ్రీశైలం(లడ్డు) గౌడ్,చందు,ప్రదీప్, రమేష్,స్వామి, శ్రీనివాస్ గౌడ్, అష్రఫ్,మహమ్మద్ సాదక్,శంకర్,ప్రకాష్, జయంత్ రెడ్డి, ప్రవీణ్,అభిలాష్,సందీప్,ఎస్ పి శివ, మురళి యాదవ్, రాజు ముదిరాజ్,శ్రీను,కన్నయ్య,విశ్వేశ్, సాయి,శివకుమార్, రమేష్,చరణ్,సతీష్,కిరణ్ సాయి ప్రసాద్,కుంచం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# గంగా నగర్ లో బతుకమ్మ సంబురాలు



**ప్రజావినికిడి,(అంబర్ పేట్):** అంబర్పేట్ నియోజకవర్గ గోల్నాక డివిజన్ గంగానగర్ లో సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యురాలు సురుగు పార్వతమ్మ, అంగన్వాడీ టీచర్ వరలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు. బతుకమ్మను బంతిపూలతో అందంగా అలంకరించి ఆటపాటలతో హోరెత్తించారు. స్థానిక కాలనీ మహిళలు విచ్చేసి ఆటపాటలో పాల్గొని బతుకమ్మను ఆడారు. ఈ సందర్భంగా సురుగు పార్వతమ్మ మాట్లాడుతూ,ప్రతి సంవత్సరాన్ని బతుకమ్మ ఉత్సవాన్ని జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. చిన్నప్పుడు గ్రామాలలో అడవికి పోయి గొనుగు పువ్వు, తంగేడు పువ్వు చామంతి పువ్వు, ఇంకా రోకలి పువ్వు ముత్యాల పువ్వు తదితర పూలను తీసుకొని వచ్చి బతుకమ్మను పేర్చి కచీర్ కాడ ఆడేది అని గుర్తు చేశారు. నేడు రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ బతుకమ్మ సంబురాలు జరుపుకోవడం ఎంతో హర్షనీయమన్నారు. ప్రతి ఒక్క ఆడపడుచులు బతుకమ్మను ఆడాలని హితవు పలికారు. బతుకమ్మ ఆటలో ధార్మికత సంతరించుకుని ఉన్నదని తెలిపారు. ప్రతి ఒక్కరికి బతుకమ్మ పండుగ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. బతుకమ్మ ఆటలో జనబాయి, వరలక్ష్మి,సువేరా, సంధ్య,సురుగు పద్మ, శ్వేత,రవళి,ప్రవళి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# జూబ్లీహిల్స్ ఓటర్ల జాబితా విడుదల




**హైదరాబాద్, సెప్టెంబర్ 30:ప్రజావినికిడి** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కోసం ఎన్నికల కమిషన్ కసరత్తు పూర్తి చేసింది. ఈ మేరకు జూబ్లీహిల్స్ ఉపఎన్నిక తుది ఓటర్ల జాబితా విడుదల చేసింది. జాబితాను అధికారి సుదర్శన్ రెడ్డి మంగళవారం విడుదల చేశారు. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్‌లో మొత్తం ఓటర్లు 3 లక్షల 99 వేలు ఉన్నట్లు తెలిపారు. జూలై 1న అర్హత తేదీగా తీసుకుని ఓటర్ల జాబితా సవరణ చేసినట్లు పేర్కొన్నారు. సవరణ అనంతరం జాబితాలో 2,07,382 మంది పురుషులు, 1,91,593 మంది మహిళలు, 25 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు, 6,106 మంది యువ ఓటర్లు, 2,613 మంది వృద్ధులు , 1,891 మంది దివ్యాంగులు ఉన్నట్లు స్పష్టం చేశారు. కాగా, 139 కేంద్రాల్లో 409 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నట్లు సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో ఈ స్థానం ఖాళీ అయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎన్నికలను స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఈసీ కీలక చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఉప ఎన్నిక నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సన్నాహాలు పూర్తి చేసింది. జూబ్లీహిల్స్‌కు జరుగుతోంది ఉపఎన్నిక అయినా.. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఈ ఎన్నికపై ఆసక్తి నెలకొంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో నగరంలో అధికార కాంగ్రెస్ పార్టీకి ఆశించినన్ని సీట్లు దక్కకపోవడంతో.. ఈ ఉపఎన్నికతో నగరంలో తన ఉనికి చాటుకోవాలని చూస్తోంది. మరోపక్క బీఆర్ఎస్ పార్టీ ఉన్న సీటును కాపాడుకోవాడానికి వ్యూహాలు రచిస్తోంది. అయితే.. తుది జాబితా విడుదల కావడంతో త్వరలోనే ఉప ఎన్నిక జరిగే అవకాశం ఉంది.

# అక్టోబర్ 2న మద్యం, మాంసం దుకాణాల బంద్




**హైదరాబాద్, సెప్టెంబర్ 30:ప్రజావినికిడి** మద్యం, మాంసం ప్రియులకు జీహెచ్ఎంసీ షాకింగ్ న్యూస్ తెలిపింది. అక్టోబర్ 2వ తేదీన మాంసం దుకాణాలు బంద్ చేస్తున్నట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ప్రకటించారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మాంసం దుకాణాలు, స్లాటర్ హౌస్‌లను జీహెచ్ఎంసీ పరిధిలో మూసివేయాలని కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఆదేశించారు. ఈ మేరకు కమిషనర్ ఓ ప్రకటన విడుదల చేశారు. అయితే ఆ రోజు దసరా కావడంతో తప్పకుండా మాంసం దుకాణాలు తెలుస్తారని అంతా భావించారు. మహాత్మా గాంధీ జయంతికి మాంసం దుకాణాలు బంద్ చేయాలని జీహెచ్ఎంసీ యాక్ట్ ప్రకారం స్టాండింగ్ కమిటీలో ఆమోదించారని గుర్తుచేశారు. సంబంధిత జీహెచ్ఎంసీ అధికారులు పర్యవేక్షణ చేపట్టి సరైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఈసారి గాంధీ జయంతి రోజునే దసరా రావడంతో మాంసం విక్రయదారులు అయోమయంలో పడ్డారు.మరోవైపు.. అక్టోబర్ 2వ తేదీ మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ వ్యాప్తంగా కూడా మాంసం షాపులతో పాటు మద్యం షాపులను కూడా మూసివేస్తున్నట్లు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రతి ఏడాది మహాత్మా గాంధీ జయంతికి తెలంగాణ వ్యాప్తంగా ఈ రూల్‌ను పాటిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ ఏడాది మహాత్మా గాంధీ జయంతి, దసరా పండుగలు ఒకే రోజు వచ్చాయి. ఈ క్రమంలో మద్యం షాపులను ప్రభుత్వం మూసివేస్తూ నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో దసరాను ఘనంగా చేసుకుంటారు. అయితే, ప్రభుత్వ నిర్ణయంపై ఏం చేయాలా అనే ఆలోచనలో మద్యం, మాంసం ప్రియులు ఉన్నారు.

# హైదరాబాద్‌లో పలుచోట్ల మరోమారు వర్షం



**హైదరాబాద్, సెప్టెంబర్ 30:ప్రజావినికిడి** హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం వరకు బాగా ఎండ కాసింది. 2.40 నిమిషాల సమయంలో ఉన్నట్టుండి భారీ వర్షం మొదలైంది. అరగంట పాటు వర్షం దంచికొట్టింది. ఉన్నట్టుండి వర్షం పడ్డంతో జనాలు తీవ్ర ఇబ్బందుపడాల్సి వచ్చింది. మరో నాలుగు రోజులు తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. అల్పపీడన ప్రభావంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు పడతాయని వెల్లడించింది. ఏపీలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రకటించింది. ఇక, అల్లూరి, పార్వతీపురం, కాకినాడ, యానాం, ఉభయ గోదావరి జిల్లాలతోపాటు నెల్లూరు, తిరుపతి జిల్లాలలో రానున్న 24 గంటల్లో పలుచోట్ల వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. వర్షాల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నివారణ సంస్థ అప్రమత్తమైంది. జిల్లా కలెక్టర్లకు కీలక సూచనలు చేసింది.



# చిన్నారుల బతుకమ్మ వేడుకలు

**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
బతుకమ్మ సంబరాలు హైదరాబాద్ పాతబస్తీ లో ఘనంగా నిర్వహించారు.మదన్న పేటలో చిన్నారులు గుండె పునర్విత,గుండె శ్రేయానిషితా తీరొక్క పూలతో బతుకమ్మ లను పేర్చి గౌరమ్మకి పూజలు చేశారు.ఆట పాటలతో ఆడిపాడారు.స్థానిక సాయి లాల్ తోట లో బతుకమ్మ నిమజ్జనం చేశారు.

# దుర్గామాత పూజలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత



**ప్రజావినికిడి,(బడంగ్ పేట్):**
మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ బడంగ్ పేట్ గ్రామంలో శ్రీ రామాంజనేయ భక్త సమాజం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కమిటి వారి ఆహ్వానం మేరకు దుర్గామాత పూజలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అనంతరం సాయి నగర్,అన్నపూర్ణ కాలనీలలో బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు.మాజీ కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి,నాయకులు గట్టు బాలకృష్ణ,సూర్ణగంటి విజయ్,బొల్లపల్లి కుమార్,సిరిగని సాయి,నయనా చారి, గిరి ముదిరాజ్ కమిటి సభ్యులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ సిబ్బందికి దసరా కానుక...

**స్వయంగా ప్రకటించిన దసరా కానుక అందజేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**140 మంది సిబ్బందికి 2000 చొప్పున అందజేత. - కమిషనర్ సునీత రెడ్డి ఆధ్వర్యంలో అందిన నగదు.**

**హర్షం వ్యక్తం చేస్తున్న మున్సిపల్ సిబ్బంది.. - ఉత్తమ సిబ్బంది 5 మందికి 5000 చొప్పున అందజేసిన ఎమ్మెల్యే..**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
పట్టణ పురవీధుల్లో నిరంతరం శ్రమించే మున్సిపల్ సిబ్బందికి ఒక మాట ఇచ్చారు నాయకుడు వీర్లపల్లి శంకర్.వారి కష్టానికి కన్నీళ్ళకు తోడుగా దసరా పండుగ సందర్భంగా
ఓ కానుకను ఇస్తానని మూడు నెలల కింద షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వారికి హామీని ఇచ్చారు. ఆ పదం ఒక భరోసాగా..ఆ హామీ ఒక ఆశగా కార్మిక మనసుల్లో ఒక కోరికగా నిలిచింది. నేడు వారందరి కోరికను తీరుస్తూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ 140 మంది మున్సిపల్ సిబ్బందికి 2000 చొప్పున దసరా కానుకను అందజేశారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సునీత రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బందికి కనుకలను అందజేసే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై సిబ్బందికి దసరా కానుకను అందజేశారు. అదేవిధంగా తమ డిపార్టుమెంటులో ఉత్తమ సిబ్బంది 66 మందికి 5000 చొప్పున ప్రోత్సాహకాని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మున్సిపల్ సుందరీకరణకు నిరంతరం కృషి చేస్తున్న సిబ్బంది సేవలు వెలకట్టలేనివని,అమ్మ కంటే గొప్పోళ్ళుగా నిలుస్తారని అన్నారు. అలాంటి కార్మికులకు తన వంతుగా సహాయం అందజేయాలనే ఉద్దేశంతోనే 140 మంది మున్సిపల్ సిబ్బందికి 2000 చొప్పున దసరా కానుక అందజేయాలని అనుకున్నానని, ఆ మేరకే నేడు వారికి అందజేయడం జరిగిందన్నారు. సిబ్బందికి దసరా కనుక అందజేయడం చాలా సంతోషంగా ఉందని ఆయన ఈ సందర్భంగా ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం పలువురు సిబ్బంది ఎమ్మెల్యే శంకర్ మంచి మనసున్న నాయకుడని,ఇలాంటి నాయకుడు ఉండడం తమ అదృష్టమని వారు కొనియాడారు. దసరా పండుగ సందర్భంగా మా అందరికీ కానకలు అందజేసినా ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని వారు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ అగ్గనూరు విశ్వం,సీనియర్ నేతలు కృష్ణారెడ్డి, అగ్గనూరు బస్వం,ఇబ్రహీం, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# చౌదర్ గూడా గ్రామంలో అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు..

**తీరొక పూలతోటి బతుకమ్మలను అలంకరించిన మహిళా మణులు..**





**ప్రజావినికిడి,(శంషాబాద్):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం చౌదర్ గూడా గ్రామంలో అంబరాన్ని తాగిన బతుకమ్మ సంబరాలు గ్రామంలోనీ ఆడపడుచులందరూ తమ అభిరుచికి తగ్గట్టు వస్త్రధారణతో పువ్వులనే దేవతలుగా భావించి బతుకమ్మ పండుగను జరుపుకోవడం తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక ఇందులో భాగంగా చౌదరిగుడా గ్రామంలో ఆడపడుచులందరూ రంగురంగు పూలతో బతుకమ్మలను అలంకరించి తమ గుమ్మాల ఎదురుగా పెట్టి పూజించిన అనంతరం గ్రామ



నడిబొడ్డులో గల పోచమ్మ తల్లి గుడి దగ్గరకు మహిళలందరూ చేరుకొని బతుకమ్మలను ఒకే చోట పెట్టి వాటి చుట్టూ బతుకమ్మ పాటలతో అలరిస్తూ వాళ్ళు చేసిన నృత్యాలు గ్రామస్తులు అందరిని అలరించి అబ్బురపరిచేలా సాగిన ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు పెద్దలు యువకులు సకుటుంబ సమేతంగా పాల్గొని తమ ఆనందాన్ని పంచుకున్నారు. శరన్నవరాత్రుల సందర్భంగా అమ్మవారి దివ్య ఆశీస్సులు గ్రామం పై అదే విధంగా రాష్ట్ర ప్రజలపై దేశ ప్రజలపై ఉండాలని కోరుకున్నారు.

# ఎయిర్ బస్ ను ఏపీకి ఆహ్వానించిన మంత్రి నారా లోకేశ్

ఢిల్లీ సెప్టెంబర్ 30:ప్రజావినికిడి
ఏపీ మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు. ఎయిర్ బస్ సంస్థ బోర్డు సమావేశానికి హాజరయ్యారు. మేకిన్ ఇండియా కార్యాచరణలో భాగంగా ఎయిర్ బస్ సంస్థ తొలిసారిగా తన బోర్డు సమావేశాన్ని ఢిల్లీలో నిర్వహిస్తోంది. ఈ సమావేశానికి హాజరైన నారా లోకేశ్... ఏపీకి రావాలంటూ ఎయిర్ బస్ ప్రతినిధులను ఆహ్వానించారు. ఏపీలో ప్రపంచస్థాయి ఏరోస్పేస్ తయారీ కేంద్రం ఏర్పాటుకు లోకేశ్ ఈ సందర్భంగా ప్రతిపాదన చేశారు. రాష్ట్రంలో పారిశ్రామిక అవసరాలకు అనువైన భూమి ఉందని వివరించారు. ఏపీలో ఎయిర్ బస్ సంస్థకు అవసరమైన అన్ని సౌకర్యాలు సిద్ధంగా ఉన్నాయని స్పష్టం చేశారు. ప్రోగ్రెసివ్ ఏరోస్పేస్ పాలసీ, ప్రత్యేక ప్రోత్సాహకాలు ఉంటాయని లోకేశ్ వెల్లడించారు. మల్టిపుల్ ఏరోస్పేస్ కారిడార్, ఎయిర్ పోర్టులు,



పోర్టులతో అనుసంధానంపై వారికి భరోసా ఇచ్చారు. వేగవంతమైన అనుమతులతో సహా అన్ని




సదుపాయాలను సింగిల్ విండో ద్వారా అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. ఎయిర్ బస్ కు గోల్డ్ స్టాండర్డ్ వేదికగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తుందని మంత్రి నారా లోకేశ్ ఉద్ఘాటించారు. ఈ సమావేశానికి కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కూడా హాజరయ్యారు.

# వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

## సూర్యప్రభ,చంద్రప్రభ వాహనాలపై స్వామివారు -డ్రైఫ్రూట్స్‌తో స్నపన తిరుమంజనం



తిరుమల, సెప్టెంబర్ 30:ప్రజావినికిడి
తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు తుదిదశకు చేరుకున్నాయి. ఉదయం సూర్యప్రభ వాహనంపై దర్శనమిచ్చిన శ్రీమలయప్పస్వామి రాత్రి చంద్రప్రభ వాహనంపై నవనీత కృష్ణుడి అలంకారంలో భక్తులను కటాక్షించారు. చంద్రుడు శివునికి శిరోభూషణమైతే ఇక్కడ శ్రీహరికి వాహనంగా ఉండటం విశేషం. చంద్రప్రభ వాహనంపై స్వామిని చూడగానే భక్తుల మనసు ఉప్పొంగుతుంది. వాహన సేవకు ముందు కళాబృందాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్‌సింఘాల్, పలువురు బోర్డు సభ్యులు వాహన సేవలో పాల్గొన్నారు. బుధవారం ఉదయం 7గంటలకు రథోత్సవం, రాత్రి 8గంటలకు అశ్వవాహన సేవ అశ్వవాహన సేవతో స్వామి వారికి వాహన సేవలు ముగియనున్నాయి. గురువారం పుష్కరిణిలో చక్రత్తాళ్వారుకు స్నపన తిరుమంజనం, రాత్రికి ధ్వజావహరోహణంతో బ్రహ్మోత్సవాలు



పరిసమాప్తమవుతాయి. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీవారి ఆలయంలో పవిత్రాలు, డ్రై ఫ్రూట్లు, రోజామాలల అలంకారంతో స్నపన తిరుమంజనం శోభాయమానంగా జరిగింది. ఆలయంలోని రంగనాయకుల మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ రకాల ఫలాలు, పుష్పాలతో స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను అందంగా అలంకరించారు. నీలి పవిత్రాలు, లవంగాలు, వట్టివేరు, తులసి, డ్రైఫ్రూట్లు, రోజామాలలతో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారి ఉత్సవమూర్తులను అలంకరించారు. వివిధ రంగుల పుష్పాలు, ఫలాలు, సాంబ్రాణి, ధూపదీప నైవేద్యాల నడుమ రంగనాయకుల మండపం నూతనత్వాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు కొబ్బరినీళ్లు తదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. వేదపండితులు చతుర్వేదపారాయణం ఆలపించారు. బ్రహ్మోత్సవాల సమయంలో వాహనసేవల్లో తిరువీధుల్లో ఊరేగి అలసిపోయే స్వామివారు స్నపన తిరుమంజనంతో సేదతీరుతారని ఆలయ అర్చకులు తెలిపారు.

# అప్పుడు ఇప్పుడు కాంగ్రెస్ పాలనలోనే గ్రూప్-1 నియామకాలు

## పదేళ్లలో నిరుద్యోగుల కలలు కలలుగానే మిగిలాయి నేడు ప్రజా పాలనలో నిజమవుతున్నాయి

### స్టాంప్స్ - రిజిస్ట్రేషన్ శాఖకు వన్నెతేవాలి -మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..





(హైదరాబాద్) సెప్టెంబర్ 30:ప్రజావినికిడి :ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే ఉద్యోగాలు వస్తాయని నిరుద్యోగులు కన్న కలలు గడచిన పది సంవత్సరాలలో కలలుగానే మిగిలాయని
రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం వారి కలలను నిజం చేస్తోందని అన్నారు.పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా గ్రూప్ -1 నియామకాల్లో ఎంపికై స్టాంప్స్ %డ% రిజిస్ట్రేషన్ శాఖలో జిల్లా రిజిస్ట్రార్‌లుగా నియమితులైన పలువురు అభ్యర్థులు మంగళవారం సచివాలయంలో మంత్రి ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రి వారిని అభినందించారు.
ప్రజా ప్రభుత్వం అనేక కార్యక్రమాలతో ముందుకు వెళుతోందని,ఈ కీలక సమయంలో కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్న అభ్యర్థులపై గురుతరమైన బాధ్యత ఉందన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలో 2011 లో గ్రూప్ -1 కు నోటిఫికేషన్ జారీ చేయగా,2018 లో భర్తీ ప్రక్రియ పూర్తయిందని గుర్తుచేశారు.ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్ -1ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్‌లు జారీ చేస్తే మీరేంది భర్తీ చేసేది,తెలంగాణ సాధించుకున్నతర్వాత స్వరాష్ట్రంలో మా ఉద్యోగాలను మేమే భర్తీ చేసుకుంటామని నిరుద్యోగుల్లో ఆశలు రేకెత్తించి అధికారంలోకి వచ్చాక ఆ ఊసే ఎత్తని ఆ పార్టీ నాయకులు ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం శోచనీయమన్నారు
ఉద్యోగాలు ఇవ్వాలన్నా,పేదలకు అండగా ఉండాలన్నా కాంగ్రెస్ ప్రభుత్వాలతోనే సాధ్యమని తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా గ్రూప్-1పోస్టులు భర్తీ చేసి ప్రజాప్రభుత్వం చరిత్ర సృష్టించిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలోనూ గ్రూప్-1 పరీక్షలు నిర్వహించి నియామకాలు జరిపిన ఘనత కూడా కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో క్రమం తప్పకుండా ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్ -1నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగాలు భర్తీ చేసేవారని ఏ ఉద్యోగిని అడిగినా ఫలాన సంవత్సరంలో నియమితులయ్యామని చెప్పేవారు.కానీ దురదృష్టవశాత్తూ గడచిన పదేళ్లలో ఒక్క గ్రూప్-1ఉద్యోగాన్ని కూడా భర్తీ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఉద్యోగాల భర్తీకి సంబంధించిన టిజిపిఎస్సీని పూర్తిగా నిర్వీర్యం చేశారని,ఈ దశలో అధికారంలోకి వచ్చిన తమ ప్రభుత్వం టిజిపిఎస్సీని పూర్తిగా ప్రక్షాళన చేసి గ్రూప్-1, గ్రూప్-2 నోటిఫికేషన్లు జారీ చేయడమేకాకుండా ఉద్యోగాలను కూడా భర్తీ చేస్తోందని అన్నారు. ఏడాదిన్నరలోనే
దాదాపు 60 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేశామని అన్నారు. ఇది చూసి ఓర్వలేని కొంతమంది ప్రభుత్వంపై విషం కక్కుతున్నారని దుయ్యబట్టారు.
గత ప్రభుత్వం స్టాంప్స్ %డ% రిజిస్ట్రేషన్ శాఖను ఒక ఆదాయ వనరుగానే చూసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ఎన్నో సంస్కరణలు తీసుకురావడం జరిగిందన్నారు.ప్రజల సమయాన్ని ఆదా చేసేలా
స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువచ్చామని కార్పొరేట్‌కు ధీటుగా అత్యంత ఆధునిక వసతులతో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలను నిర్మిస్తున్నామని తెలిపారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా వాడుకొని అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట వేస్తున్నామని అన్నారు.ప్రభుత్వ ఆలోచనలకు ఆకాంక్షలకు అనుగుణంగా నిజాయితీతో నిబద్ధతతో విధులు నిర్వహించి ప్రభుత్వ పేరు ప్రతిష్ఠలను పెంచాలని ఈ సందర్భంగా కొత్తగానియమితులైన జిల్లా రిజిస్ట్రార్‌లకు మంత్రిగారు సూచించారు.

# దుర్గమ్మగా వరంగల్ భద్రకాళి



వరంగల్, సెప్టెంబర్ 30:ప్రజావినికిడి వరంగల్‌లోని శ్రీ భద్రకాళి అమ్మవారి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు కన్నులపండువగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి అర్చకులు విశేష పూజలు నిర్వహిస్తున్నారు. అమ్మవారిని మహాదుర్గ అలంకరణలో సుందరంగా అలంకరించారు. సింహవాహనంపై కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలి వచ్చారు. అమ్మవారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగుతోంది. భక్తులు భారీగా రావడంతో అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేశారు.

-----------

# దుర్గాదేవి అలంకారంలో కనకదుర్గమ్మ

## వర్షంలోనూ దర్శనానికి క్యూ కట్టిన భక్తులు



విజయవాడ, సెప్టెంబర్ 30:ప్రజావినికిడి
విజయవాడ ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. మంగళవారం అమ్మవారు శ్రీ దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. వర్షం కారణంగా విజయవాడ ఇంద్రకీలాద్రి అమ్మవారి దర్శనానికి వస్తున్న భక్తులు కాస్త ఇబ్బంది పడ్డారు. ఉచిత దర్శనం క్యూ లైన్‌లో వస్తున్న భక్తులు వానలో తడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దుర్గాష్టమి సందర్భంగా ఉదయం నుంచి భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారి దర్శనానికి పోటెత్తారు. మధ్యాహ్నం ఒక్కసారిగా వర్షం కురిసింది. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా క్యూ లైన్లలో భక్తులు బారులు తీరారు. వర్షం వచ్చినా భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# చిన్న కంట్రాక్టర్లకు దసరా కానుక

## 5లక్షల వరకు చెల్లింపులకు ఆర్థిక శాఖ నిర్ణయం



అమరావతి సెప్టెంబర్ 30:ప్రజావినికిడి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ దసరా పండుగ వేళ చిన్న కాంట్రాక్టర్లకు శుభవార్త చెప్పింది. దీంతో 2014-19 మధ్య పనులు చేసి సుదీర్ఘ కాలంగా బిల్లుల కోసం వేచిచూస్తున్న చిన్న కాంట్రాక్టర్లకు భారీ ఊరట లభించనుంది. వీరికి చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించాలని నిర్ణయించారు. రూ.5 లక్షల మేర పనులు చేసిన అన్ని బిల్లులు చెల్లించాలని ఆర్థిక శాఖ నిర్ణయం తీసుకుంది. అలాగే.. 2019 నుంచి నేటి వరకు చేపట్టిన వాటిలో రూ.5 కోట్ల మేర బిల్లుల చెల్లింపులు కూడా చేస్తున్నట్లు ప్రకటించింది. ఆర్థిక శాఖ నిర్ణయంతో దాదాపు రూ.400 కోట్ల మేర చిన్న కాంట్రాక్టర్లకు లబ్ది చేకూరనుంది.ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన నాటి నుంచి ఇప్పటి వరకు పలు దఫాలుగా నాటి పెండింగ్ బిల్లుల చెల్లింపులను చేసుకుంటూ వచ్చింది. అయితే.. దసరా పండుగ సందర్భంగా బిల్లుల చెల్లింపుల ప్రక్రియ భారీగా చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ మేరకు ఆర్థిక శాఖ నిర్ణయం తీసుకుంది. ఒకటి, రెండు రోజుల్లో చిన్న కాంట్రాక్టర్ల అకౌంట్లలోకి బిల్లుల సొమ్ము జమ కానున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో చిన్న కాంట్రాక్టర్లు.. సీఎం చంద్రబాబుకు, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొలువు తీరిందని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కృష్ణా రిటైనింగ్ వాల్ పక్కన ఊట

## నీరు చేరి మునిగిపోతున్న ఇళ్లు

## శాశ్వత పరిష్కాం చూపాలన్న సిపిఎం




విజయవాడ, సెప్టెంబర్ 30:ప్రజావినికిడి : కృష్ణా నది తీవ్ర వరద ప్రవాహంతో రిటైనింగ్ వాల్ పక్కన ఉన్న ఊట వల్ల వరద నీరు చేరి ఇండ్లు మునిగిపోతున్నాయని, ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు డిమాండ్ చేశారు. మంగళవారం కృష్ణా పరీవాహక ప్రాంతాలైన రామలింగేశ్వర నగర్, తారక రామానగర్, కృష్ణలంక, రణధీవే నగర్ లలో సిపిఎం నేతలు పర్యటించారు. వరదనీట మునిగిన ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సిహెచ్ బాబూరావు మీడియాతో మాట్లాడుతూ .. సుదీర్ఘ ప్రజా పోరాటాల కృషితో సాధించుకున్న రిటైనింగ్ వాల్ వరద ప్రవాహం నుండి అనేక వేల ఇండ్లను కాపాడుతున్నదని హర్షాన్ని వ్యక్తం చేశారు. రిటైనింగ్ వాల్ పక్కన ఊట ఏర్పడకుండా, ఇళ్ళు మునగకుండా ప్రభుత్వం, కార్పొరేషన్, ఇరిగేషన్ శాఖలు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. కృష్ణా కరకట్ట ప్రజలు వరద ముంపుకు గురికాకుండా ఉండేందుకు కృష్ణా నదిపై రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేసి ఇక్కడి ప్రజలు, సిపిఎం సుదీర్ఘకాలం పోరాడి రిటైనింగ్ వాల్‌ను సాధించుకున్నారని గుర్తు చేశారు. రిటైనింగ్ వాల్ వలన కృష్ణా నదికి రెండు మూడు పర్యాయాలు వరద వచ్చినా ఇళ్ళు మునగకుండా అడ్డుకోగలిగిందన్నారు. కానీ రిటైనింగ్ వాల్ పక్కన కృష్ణా నది ఊట రూపంలో ఇళ్ళను ముంచుతూ నీరు చేరుతుందని తెలిపారు. దాదాపు ఒక వరస ఇండ్లు ఈ వరద నీటితో మునిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రిటైనింగ్ వాల్ పక్కన ఊట ఏర్పడకుండా, వరద నీట ఇండ్లు మునగకుండా ప్రభుత్వం, కార్పొరేషన్, ఇరిగేషన్ శాఖలు శాశ్వత పరిష్కారం చూపాలని బాబూరావు డిమాండ్ చేశారు.



# పాకిస్థాన్ ఆటగాళ్లు స్లెడ్జింగ్‌కు పాల్పడ్డారు

• తిలక్ వర్మ సంచలన వ్యాఖ్యలు

ఆసియా కప్ ఫైనల్‌లో పాకిస్థాన్‌పై యుద్ధం చేసి.. భారత జట్టుకు ట్రోఫీ అందించిన తెలంగాణ పోరడు.. క్రికెటర్ తిలక్ వర్మ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆసియా కప్ ఫైన్ మ్యాచ్‌లో పాకిస్థాన్ ఆటగాళ్లు స్లెడ్జింగ్‌కు పాల్పడ్డారని తెలిపారు. ఆట సమయంలో పాకిస్థాన్ ఆటగాళ్లు రెచ్చగొట్టే ప్రయత్నం చేశారని.. అయినా కూడా వాటిని పట్టించుకోకుండా తాను బ్యాట్‌తో సమాధానం చెప్పినట్లు తిలక్ వర్మ వివరించారు.ఆసియా కప్ ముగిసిన అనంతరం సోమవారం సాయంత్రం దుబాయి నుంచి హైదరాబాద్ వచ్చిన తిలక్ వర్మ మంగళవారం తన కోచింగ్ సెంటర్‌ను సందర్శించాడు. హైదరాబాద్‌లోని చందానగర్‌లో ఉన్న లేగాల స్పోర్ట్స్ అకాడమీకి చేరుకుని సందడి చేశారు. ఈ సందర్భంగా తన కోచ్ సలీమ్‌తో ఆప్యాయంగా మాట్లాడారు. ఈ క్రమంలోనే అక్కడ శిక్షణ పొందుతున్న భావి క్రికెటర్లతో తిలక్ వర్మ మాట్లాడాడు. అనంతరం మీడియా సమావేశంలో క్రికెటర్ తిలక్ వర్మ కీలక వ్యాఖ్యలు చేశారు. 'దేశాన్ని గెలిపించాలనే లక్ష్యంతోనే ఆడా. భారత్‌ను గెలిపించడమే లక్ష్యంగా పెట్టుకుని పాకిస్థాన్‌పై ఆడా. మ్యాచ్‌ను గెలిపించి తీరాలనే పట్టుదలతో ఆడా' అని తిలక్ వర్మ తెలిపాడు. విరాట్ కోహ్లీ నాకు ఎంతో స్ఫూర్తినిచ్చారని.. కోహ్లీతో తనను పోల్చడం గర్వంగా అనిపిస్తోందని ప్రకటించాడు. భారత జట్టులో అద్భుతమైన బౌలర్లు ఉన్నారని.. ఆసియాకప్ ఫైనల్‌లో గెలవడం ఆనందంగా ఉందని చెప్పాడు. తన కళ్ల ముందు దేశమే కనిపించిందని తెలిపాడు.'ప్రతి మ్యాచ్‌లో వ్యూహాలు మార్చుకుంటూ గెలుపు కోసం కృషి చేశాం. అందరం సమష్టిగా కష్టపడ్డాం. చాలా ఒత్తిడిలోనే నేను బ్యాటింగ్ చేశా. దేశాన్ని గెలిపించాలన్న లక్ష్యంతోనే ఆడాను' అని హైదరాబాద్ క్రికెటర్ తిలక్ వర్మ వివరించారు. పాకిస్థాన్ క్రికెటర్లు మ్యాచ్ సందర్భంగా స్లెడ్జింగ్‌కు పాల్పడ్డా కూడా.. ఉద్రేకానికి.. కోపానికి గురికాకుండా వారికి బ్యాట్‌తోనే సమాధానం ఇచ్చినట్లు తిలక్ వర్మ వెల్లడించారు.



# వెస్టిండీస్‌తో తొలి టెస్ట్ ఆడే భారత తుది జట్టు ప్రకటన

• కరుణ్ నాయర్, అభిమన్యు ఈశ్వరన్‌కు చోటు

ఆసియా కప్ 2025లో విజేతగా నిలిచిన టీమిండియా 4 రోజుల వ్యవధిలోనే సుదీర్ఘ ఫార్మాట్ ఆడనుంది. సొంతగడ్డపై వెస్టిండీస్‌తో జరిగే రెండు టెస్టుల సిరీస్‌లో బరిలోకి దిగనుంది. అక్టోబర్ 2( గురువారం) దసరా రోజున అహ్మదాబాద్ వేదికగా తొలి టెస్ట్ ప్రారంభం కానుంది. ఇప్పటికే ఈ సిరీస్ కోసం 15 మంది సభ్యులతో కూడిన జట్టును భారత సెలెక్షన్ కమిటీ ప్రకటించింది. ఇంగ్లండ్ పర్యటనలో ఆడిన కరుణ్ నాయర్, అభిమన్యు ఈశ్వరన్, ఆకాష్ దీప్, రిషభ్ పంత్‌లపై వేటు పడింది. గాయాల కారణంగా రిషభ్ పంత్, ఆకాస్ దీప్ ఈ సిరీస్‌లకు దూరంగా కాగా.. పేలవ ప్రదర్శనతో కరుణ్ నాయర్, అభిమన్యు ఈశ్వరన్ చోటు కోల్పోయారు.భారత్-ఏ తరఫున అద్భుత ప్రదర్శన కనబర్చిన ఆర్‌సీబీ బ్యాటర్ దేవదత్ పడిక్కల్, స్పిన్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్, బ్యాకప్ వికెట్ కీపర్గా నారయణ్ జగదీషన్ ఈ టెస్ట్ టీమ్‌లో చోటు దక్కించుకున్నారు. ఇంగ్లండ్ గడ్డపై నిరాశపర్చిన సాయి సుదర్శన్ తన స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. టెస్ట్ క్రికెట్‌కు స్వల్ప విరామం ప్రకటించడంతో శ్రేయస్ అయ్యర్ అవకాశాన్ని అందుకోలేకపోయాడు. గాయం కారణంగా సర్ఫరాజ్ ఖాన్ కూడా భారత జట్టులోకి రీఎంట్రీ ఇవ్వలేకపోయాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా జరిగే ఈ సిరీస్ గెలవడం టీమిండియాకు కీలకం. ఈ క్రమంలోనే టీమిండియా కాంబినేషన్ ఎలా ఉండబోతుందనేది చర్చనీయాంశంగా మారింది. ఓపెనర్లుగా యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ బరిలోకి దిగనుండగా.. మూడో స్థానంలో సాయి సుదర్శన్ ఆడనున్నాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నాలుగో స్థానంలో బ్యాటింగ్ చేయనుండగా.. ఐదో స్థానంలో దేవదత్ పడిక్కల్, నితీష్ కుమార్ రెడ్డిలో ఒకరికి చోటు దక్కనుంది. బౌలింగ్ ఆప్షన్ కావాలనుకుంటే నితీష్‌కు చోటు దక్కుతుంది. లేదంటే దేవదత్ పడిక్కల్ బరిలోకి దిగుతాడు. వికెట్ కీపర్‌గా ధ్రువ్ జురెల్ బరిలోకి దిగనుండగా.. స్పిన్ ఆల్‌రౌండర్లుగా రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ ఆడనున్నారు. అయితే సుందర్‌కు లోకల్ బాయ్ అక్షర్ పటేల్ నుంచి పోటీ ఎదురవ్వనుంది. అహ్మదాబాద్ అతని హోమ్ గ్రౌండ్. ఈ కోణంలో ఆలోచిస్తే అతనికే అవకాశం దక్కుతుంది. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్ ఆడనుండగా.. పేసర్లుగా మహమ్మద్ సిరాజ్, జస్‌ప్రీత్ బుమ్రా బరిలోకి దిగుతారు. భారత పిచ్‌లు సహజంగానే స్పిన్‌కు అనుకూలిస్తాయి. కాబట్టి టీమిండియ ముగ్గురు స్పిన్నర్లు, ఇద్దరు పేసర్లతో బరిలోకి దిగనుంది.వెస్టిండీస్‌తో తొలి టెస్ట్‌కు భారత తుది జట్టు(అంచనా)యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్(కెప్టెన్), దేవదత్ పడిక్కల్/నితీష్ కుమార్ రెడ్డి, ధ్రువ్ జురెల్(కీపర్), రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్/అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ్, జస్‌ప్రీత్ బుమ్రావెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్‌కు ఎంపికైన భారత జట్టుయశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్(కెప్టెన్), దేవదత్ పడిక్కల్, నితీష్ కుమార్ రెడ్డి, ధ్రువ్ జురెల్(కీపర్), రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్,అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ్, జస్‌ప్రీత్ బుమ్రా, నారయణ్ జగదీషన్, ప్రసిధ్ కృష్ణ

# టీమ్‌ఇండియాకు బీసీసీఐ బెస్ట్ విషెస్!



రానున్న మరికొన్ని గంటల్లోనే మహిళల వన్డే వరల్డ్ కప్ ప్రారంభం కానుంది. మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు గువాహటిలో భారత్, శ్రీలంక జట్లు మ్యాచ్ ఆడనున్నాయి. ఈనేపథ్యంలో టీమ్ ఇండియాను ప్రశంసిస్తూ బీసీసీఐ ఒక వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసింది. దానికి 'కలతోనే అన్నీ మొదలవుతాయి' అనే క్యాప్షన్ అటాచ్ చేసి విడుదల చేసింది.2 నిమిషాల 21 సెకన్ల డ్యూరేషన్ ఉన్న ఈ వీడియో టీమ్‌ఇండియా ఫ్యాన్స్‌కు ఆకట్టుకునేలా రూపొందించారు. జట్టు సభ్యుల అరుదైన చైల్డ్ హుడ్ ఫొటోలనూ పొందుపరిచారు. దేశం కోసం వారు చేసిన, చేస్తున్న త్యాగాల గురించి తెలియజేశారు. టీమ్‌ఇండియాకు ప్రాతినిధ్యం వహించడం ఎంత పెద్ద కలో తెలిపారు. భారత జట్టు కేవలం 11 మంది ఆటగాళ్లు మాత్రమే కాదు కోట్లాది మంది అభిమానుల కలల ప్రతిరూపం. బీసీసీఐ షేర్ చేసిన తాజా వీడియోలో ఇదే విషయాన్ని టీమ్‌ఇండియా సభ్యులు హృదయపూర్వకంగా పంచుకున్నారు. ఈ వీడియో సోషల్ మీడియాలోకి రాగానే అభిమానులు రియాక్ట్ అవుతున్నారు. కామెంట్స్‌లో భారత్‌కు అండగా నిలుస్తూ తమ ప్రేమను వ్యక్తం చేస్తున్నారు. ఈ టోర్నీకి భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తోంది. ఈ టోర్నీలో భారత మహిళలు పాక్ జట్టుతో తలపడనున్నారు. దీంతో మరోసారి ఇండోపాక్ మ్యాచ్ చూసే అవకాశం దక్కనుంది. మరి ఈ మ్యాచ్ ఎప్పుడు ఎక్కడ జరగనుందో తెలుసుకుందాం! భారత్- శ్రీలంక మ్యాచ్‌తోనే ఈ టోర్నీకి తెర లేవనుంది. సెప్టెంబర్ 30 గువాహటి వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. ఆ తర్వాత రెండో మ్యాచ్‌లోనే పాకిస్థాన్‌తో పోరు ఉండనుంది. అక్టోబర్ 05న ఈ హై వోల్టేజ్ మ్యాచ్ ఉండనుంది. ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ఈ మ్యాచ్ శ్రీలంక రాజధాని కొలంబో వేదికగా జరగనుంది. మధ్యాహ్నం 3.00 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. అంటే మరో 5 రోజుల్లోనే పాక్‌తో మ్యాచ్ ఉండనుంది. ఆపరేషన్ సిందూర్ అనంతరం పరిణామాలు, రీసెంట్‌గా ఆసియా కప్‌లో కాంట్రవర్సీ నేపథ్యంలో అమ్మాయిల మ్యాచ్‌పై కూడా ఆసక్తి పెరిగింది. ఈ మ్యాచ్ కోసం అభిమానులు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. కాగా, ఆసియా కప్‌లో పాక్ ప్లేయర్లకు టీమ్‌ఇండియా ఆటగాళ్లు షేక్‌హ్యాండ్ ఇవ్వని నేపథ్యంలో అమ్మాయిలు కూడా ఇదే ఫాలో అవుతారా అనే ఆసక్తి పెరిగింది. లేదా షేక్‌హ్యాండ్ ఇస్తారా అనేది చూడాల్సి ఉండాలి. ఏదేమైనా రెండు వారాల వ్యవధిలో మూడు సార్లు పాక్‌తో మ్యాచ్ తర్వాత అమ్మాయిల మ్యాచ్ ఉండడంతో క్రికెట్ అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.

# వైభవ్ సూర్యవంశీ బీభత్సమైన ప్రదర్శన

వైభవ్ సూర్యవంశీ స్ట్రాంగ్ ఎటాక్ తర్వాత ఆస్ట్రేలియా మళ్ళీ కన్నీళ్లు పెట్టుకుంటుంది. సరిగ్గా ఒక సంవత్సరం తర్వాత, ఒక భారీ అవకాశం వచ్చింది. అదే జట్టు, అదే ఫార్మాట్, అదే తేదీ. కాబట్టి, అక్టోబర్ 1, 2024న చేసినట్లుగానే వైభవ్ సూర్యవంశీ అద్భుతమైన సెంచరీ సాధిస్తాడా అతను మరోసారి కొత్త ప్రపంచ రికార్డును సృష్టిస్తాడా ఏడాది క్రితం చెన్నైలో ఆస్ట్రేలియాతో జరిగిన మల్టీ-డే మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ బ్రిస్బేన్‌లో కూడా మెరుస్తాడా లేదా అనేది చూడాలి. ఈ ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి, ముందుగా, వైభవ్ సూర్యవంశీ ఒక సంవత్సరం క్రితం అక్టోబర్ 1, 2024న ఆస్ట్రేలియన్ అండర్-19 జట్టుపై ఏమి చేశాడో తెలుసుకుందాం. ఆ మ్యాచ్ వైభవ్ సూర్యవంశీకి చాలా ప్రత్యేకమైనది. ఎందుకంటే, ఇది అండర్-19 మల్టీ-డే ఫార్మాట్‌లో అతని అరంగేట్రం. కానీ, వైభవ్ తన అరంగేట్రంలో భారీ ప్రభావాన్ని చూపించి ఆశ్చర్యపరిచాడు. చెన్నై మైదానంలో ఆస్ట్రేలియన్ బౌలర్లను ఓడించి, అతను కేవలం 58 బంతుల్లో 14 ఫోర్లు, 4 సిక్సర్లతో మొత్తం 18 సిక్సర్లు, ఫోర్లతో అద్భుతమైన సెంచరీని సాధించాడు. అక్టోబర్ 1, 2024న ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ 62 బంతుల్లో 104 పరుగులు చేశాడు. ఆ ఇన్నింగ్స్‌తో అతను ప్రపంచ రికార్డును కూడా సృష్టించాడు. అంతర్జాతీయ యూత్ టెస్ట్ మ్యాచ్ లో సెంచరీ చేసిన ప్రపంచంలోనే అతి పిన్న వయస్కుడైన బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు.ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే, వైభవ్ సూర్యవంశీ ఒక సంవత్సరం తర్వాత, అక్టోబర్ 1, 2025న ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో జరిగే యూత్ టెస్ట్ మ్యాచ్‌లో ఏమి చేస్తాడు అతను ఏ రికార్డును సృష్టిస్తాడు ఒకే తేడా ఏమిటంటే, ఈసారి ఆస్ట్రేలియాపై గడ్డపై ఆడనున్నాడు. సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 3 వరకు బ్రిస్బేన్‌లో భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా అండర్-19 జట్ల మధ్య మొట్టమొదటి మల్టీ-డే మ్యాచ్ జరుగుతోంది. మ్యాచ్ మొదటి రోజున, ఆస్ట్రేలియా ముందుగా బ్యాటింగ్ చేసి 243 పరుగులు చేసింది. దీంతో, మొదటి రోజు ఆట ముగిసింది. ఇప్పుడు, అక్టోబర్ 1, 2025న, భారత అండర్-19 జట్టు తమ మొదటి ఇన్నింగ్స్ కోసం మైదానంలోకి అడుగుపెట్టినప్పుడు, అందరి దృష్టి వైభవ్ సూర్యవంశీపై ఉంటుంది.



# రౌఫ్ చెత్త బౌలింగ్ కారణంగానే టీమిండియా విజయం

- టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్

పాకిస్థాన్ పేసర్ హరిస్ రౌఫ్‌పై టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ సెటైర్లు పేల్చాడు. తిలక్ వర్మ, భారత జట్టు అద్భుత ప్రదర్శన కంటే హరిస్ రౌఫ్ చెత్త బౌలింగ్ కారణంగానే టీమిండియా విజయం సాధించిందని విమర్శలు గుప్పించాడు. ఇందుకు హరిస్ రౌఫ్‌కు అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా కృతజ్ఞతలు కూడా చెప్పాడు.ఈ మ్యాచ్‌లో 3.4 ఓవర్లు వేసిన హరిస్ రౌఫ్ 50 పరుగులు సమర్పించుకున్నాడు. మిగతా బౌలర్లంతా కలిసి 100 పరుగులిస్తే అతనొక్కడే 50 పరుగులు ఇచ్చుకోవడం పాకిస్థాన్ విజయవకాశాలను దెబ్బతీసింది. ఈ మ్యాచ్‌పై తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన అశ్విన్.. తిలక్ వర్మతో వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్‌లపై ప్రశంసల జల్లు కురిపించాడు. 'తిలక్ వర్మ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. కఠిన సమయంలో తీవ్ర ఒత్తిడిని తట్టుకొని అతను చక్కగా రాణించాడు.మేం చాలా తేలిగ్గా మ్యాచ్ గెలిచాం. ఇందుకు హరిస్ రౌఫ్‌కు థ్యాంక్స్ చెప్పాలి. తిలక్ వర్మ స్పిన్‌ను సమర్థవంతంగా ఎదుర్కొన్నాడు. స్వీప్ షాట్స్ బాగా ఆడాడు. బంతిని గాల్లోకి లేపకుండా నేల మీదుగానే కొట్టి పరుగులు రాబట్టాడు. పిచ్‌కు తగ్గట్లుగా చాలా తెలివిగా బ్యాటింగ్ చేశాడు. ముఖ్యంగా అతని షాట్ల ఎంపిక అద్భుతం. హరిస్ రౌఫ్ వేసిన ఆఖరి ఓవర్‌లో తిలక్ వర్మ కొట్టిన సిక్స్ అంత తేలిక కాదు. ఆ షాట్ ఆడటం చాలా కష్టం. స్పిన్నర్లు వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్ అద్భుతంగా బౌలింగ్ చేశారు. వారి వల్లే భారత్ ఈ మ్యాచ్‌పై పట్టు సాధించింది. ఫర్హాన్, ఫకార్ జమాన్ పాకిస్థాన్‌కు మంచి ఆరంభాన్ని ఇచ్చారు. అయితే ఆ తర్వాతి బ్యాటర్లు దాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయారు. పాకిస్థాన్, శ్రీలంక జట్లకు ఉన్న తేడా ఇదే. శ్రీలంక బ్యాటర్లు భారత స్పిన్నర్లను అద్భుతంగా ఎదుర్కొన్నారు. పాక్ బ్యాటర్లతో పోల్చితే వారి షాట్ల ఎంపిక కూడా బాగుంది.'అని అశ్విన్ చెప్పుకొచ్చాడు.

# అమ్మకానికి ఆర్సీబీ ఫ్రాంచైజీ

ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న జట్లలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీ ఒకటి. ఆర్సీబీ జట్టుకు కోట్లలో అభిమానులు ఉన్నారు. ఐపీఎల్‌లో సుదీర్ఘ నిరీక్షణకు తెర దించుతూ, ఆ ఏడాదే ఆర్సీబీ టోర్నీలో ఛాంపియన్‌గా నిలిచింది. యంగ్ కెప్టెన్ రజత్ పాటిదార్ నాయకత్వంలో ట్రోఫీని ముద్దాడింది.అయితే గెలుపు సంబరం ఆర్సీబీకి ఎన్నో రోజులో నిలువలేదు. జూన్ 4 విక్టరీ సెలబ్రేషన్స్ సందర్భంగా బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట జరిగి 11 మంది మృతిచెందారు. ఇది క్రీడాలోకాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. దీంతో ఇది వివాదస్పదమైంది. ఈ నేపథ్యంలో తాజాగా ఐపీఎల్ మాజీ ఛైర్మన్ లలిత్ కుమార్ మోదీ ట్వీట్ సంచనలం సృష్టిస్తోంది. ఆర్సీబీ జట్టు అమ్మకానికి ఉందని అర్థం వచ్చేలా ఆయన ట్వీట్ చేశారు.'ఐపీఎల్ ఫ్రాంచైజీల్లో ఒకటైన ఆర్సీబీని అమ్ముతున్నారని గతంలోనే ఎన్నో వార్తలు వచ్చాయి. కానీ వాటిని మేనేజ్‌మెంట్ కొట్టిపారేసింది. కానీ ఇప్పుడు జట్టను విక్రయించాలని మేనేజ్‌మెంట్ డిసైడ్ అయిపోయింది. దానికి కావాల్సిన డాక్యుమెంట్ల ప్రక్రియ కూడా పూర్తి అయ్యింది. గతసీజన్‌లో ఛాంపియన్‌గా నిలవడం, భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉండడం ఇలా అన్ని విభాగాల్లో ఆర్సీబీ చాలా బలంగా ఉంది. అందుకే గ్లోబల్ లెవెల్‌లో పెట్టుబడులు పెట్టాలనుకునేవారికి ఇంతకంటే మంచి అవకాశం ఉండదు"ఎవరైతే ఈ ఫ్రాంచైజీ దక్కించుకుంటారో వారికి గుడ్ లక్. ఈ జట్టు వ్యాల్యువేషన్ రికార్డ్ స్థాయిలో ఉంటుందని పక్కా నమ్మకంగా ఉంది. ఐపీఎల్ టోర్నీ గ్లోబల్ లెవెల్‌లో ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుందో దీని విలువే చెబుతుంది. ఆర్సీబీ నిర్ణయించే ధర ఐపీఎల్‌లో అన్ని జట్లకు ఒక కొత్త బెంచ్‌మార్క్ క్రియేట్ చేస్తుంది. ఫ్రాంచైజీని దక్కించుకోవడంలో సిటీబ్యాంక్ ఆసక్తి చూపిస్తుందని నేను అనుకుంటున్నాను. అందరికి గుడ్ లక్' అని లలిత్ మోదీ సుదీర్ఘంగా రాసుకొచ్చారు.ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇది నిజమా అని నెటిజన్లు, ఫ్యాన్స్ కన్‌ఫ్యూజన్‌లో చిక్కుకుపోయింది. అయితే దీనిపై ఆర్సీబీ ఫ్రాంచైజీ నుంచి ఎలాంటి స్పందన కానీ, అధికారిక ప్రకటనగానీ రాలేదు. ఒకవేళ లలిత్ మోదీ పోస్ట్ నిజమైతే వచ్చే సీజన్‌లోపు ఆర్సీబీ ఓనర్లు మారడం పక్కా! చూడాలి మరి.కాగా, ఆర్సీబీ ప్రస్తుత విలువ భారీగానే ఉంటుంది. ఐపీఎల్‌లో అత్యంత విలువైన ఫ్రాంచైజీల్లో ఆర్సీబీ ఒకటి. 2025 సీజన్‌లో ఛాంపియన్‌గా నిలవడంతో విలువ మరింత పెరిగింది. ఈ ఏడాది జులై నాటికి ఆర్సీబీ ఫ్రాంచైజీ విలువ సుమారు రూ. 2300 కోట్లు ఉంటుందని తెలుస్తోంది. అంతకుముందు రూ.1946 కోట్లు ఉండేదని జాతీయ మీడియా తమ కథనాల్లో వెల్లడించింది.



# ‘ఓజీ’ కోసం కలిసిన మెగా కుటుంబం..

# స్పెషల్ షోలో పండగ వాతావరణం



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా వచ్చిన ‘ఓజీ’ చిత్రం బాక్సాఫీస్ వద్ద విజయాన్ని అందుకుంది. ఈ సక్సెస్‌ను పురస్కరించుకుని మెగా కుటుంబం అంతా ఒక్కచోట చేరి సందడి చేసింది. సోమవారం సాయంత్రం హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో ఈ చిత్రం ప్రత్యేక ప్రదర్శనను ఏర్పాటు చేయగా, మెగా హీరోల రాకతో అక్కడ పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి మెగాస్టార్ చిరంజీవి తన అర్ధాంగి సురేఖతో కలిసి హాజరయ్యారు. వారితో పాటు పవన్ కల్యాణ్, రామ్ చరణ్, వరుణ్ తేజ్, సాయి దుర్గ తేజ్, పంజా వైష్ణవ్ తేజ్ కూడా సినిమా చూశారు. ముఖ్యంగా పవన్ కుమారుడు అకీరా నందన్, కుమార్తె ఆద్య కూడా తండ్రి సినిమాను కుటుంబ సభ్యులతో కలిసి వీక్షించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

సినిమా పూర్తయిన తర్వాత మెగాస్టార్ చిరంజీవి, రామ్ చరణ్ చిత్ర బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. దర్శకుడు సుజీత్, సంగీత దర్శకుడు తమన్‌లను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్‌తో పాటు నటులు అడివి శేష్, రాహుల్ రవీంద్రన్ కూడా పాల్గొన్నారు. ప్రస్తుతం ఈ స్పెషల్ షోకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉన్నాయి. ముఖ్యంగా చిరంజీవి, పవన్, రామ్ చరణ్ కలిసి నవ్వుతూ మాట్లాడుకుంటున్న దృశ్యాలు అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. సుజీత్ దర్శకత్వంలో వచ్చిన ఈ గ్యాంగ్‌స్టర్ డ్రామా ఇప్పటికే ప్రేక్షకుల నుంచి మంచి స్పందన అందుకుంటుండగా, ఇప్పుడు మెగా ఫ్యామిలీ సెలబ్రేషన్స్ సినిమాకు మరింత బజ్‌ను తీసుకొచ్చాయి.

# ‘ధన పిశాచి’గా సోనాక్షి సిన్హా...

## సుధీర్ బాబు ‘జటాధర’ నుంచి కొత్త సాంగ్ విడుదల





టాలీవుడ్ హీరో సుధీర్ బాబు, బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ద్విభాషా చిత్రం ‘జటాధర’. వెంకట్ కల్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వంలో సూపర్ నేచురల్ థ్రిల్లర్‌గా రానున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మంచి ఆసక్తి నెలకొంది. తాజాగా దుర్గా పూజ పండుగను పురస్కరించుకుని, చిత్రబృందం సినిమా నుంచి ‘ధన పిశాచి’ అనే మరో కొత్త పాటను విడుదల చేసింది. ఈ పాట ప్రస్తుతం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ ధన పిశాచి పాటలో సోనాక్షి సిన్హా మునుపెన్నడూ చూడని ఉగ్రరూపంలో కనిపించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఆమె హావభావాలు, ఎనర్జిటిక్ డ్యాన్స్ మూమెంట్స్‌తో పాటకు కొత్త ఊపు తెచ్చారు. భారీ సెట్‌లో చిత్రీకరించిన ఈ పాటకు సమీర కొప్పికర్ సంగీతం అందించగా, మధుబంతి బాగ్చి అద్భుతంగా ఆలపించారు. ఈ పాట ఒకరకమైన తాండవ గీతంలా ఉందని, దైవిక స్త్రీ శక్తిని ఆవిష్కరించిందని సంగీత దర్శకురాలు సమీర కొప్పికర్ తెలిపారు. “మేము ఊహించిన శక్తి, పవర్‌ను ఈ పాట ద్వారా అద్భుతంగా పలికించగలిగాను. ఈ అనుభవం ఎంతో సంతృప్తినిచ్చింది” అని ఆమె వివరించారు. ఇటీవలే ఈ సినిమా నుంచి ‘సోల్ ఆఫ్ జటాధర’ అనే మరో థీమ్ సాంగ్‌ను కూడా మేకర్స్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ‘ఓం నమః శివాయ’ మంత్రంతో సాగే ఆ గీతం సినిమాలోని ఆధ్యాత్మిక భావనను తెలియజేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంది. రాజీవ్ రాజ్ స్వరపరిచిన ఆ పాటకు కూడా మంచి స్పందన లభించింది. ఈ చిత్రంలో దివ్యా ఖోస్లా, శిల్పా శిరోద్కర్, ఇందిరా కృష్ణ, రవి ప్రకాశ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. జీ స్టూడియోస్‌తో పాటు ఉమేశ్ కేఆర్ బన్సల్, ప్రేరణ అరోరా ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. తెలుగు, హిందీ భాషల్లో ఏకకాలంలో నిర్మితమైన ‘జటధార’ సినిమాను నవంబర్ 7న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.



# ఫ్యాషన్ ఐకాన్ లా మారిపోయిన ఐశ్వర్య రాజేష్..

ఒకప్పుడు టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో తెలుగమ్మాయిలకు అవకాశం ఇవ్వడం లేదు అనే వార్తలు ఎప్పటికప్పుడు వినిపించేవి. ముఖ్యంగా చాలామంది తెలుగు హీరోయిన్స్ తెలుగులో అవకాశాలు లేక పక్క భాషల వైపు మొగ్గు చూపి అక్కడ తమ సత్తా చాటి స్టార్ హీరోయిన్లుగా గుర్తింపు సంపాదించుకున్నారు కూడా.. అయితే ఇప్పుడు కాలం మారింది. ప్రేక్షకుల అభిరుచిలో మార్పులు వచ్చాయి. అందుకే కాలానికి తగ్గట్టుగా తెలుగు హీరోయిన్లు కూడా ట్రెండ్ ఫాలో అవుతూ.. తమను తాము ప్రూవ్ చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. అలాంటి వారిలో వైష్ణవి చైతన్య, కాకినాడ శ్రీదేవి, శివాని నాగారం ఇలా ఎంతోమంది కొత్త తెలుగు హీరోయిన్లు ఇండస్ట్రీలోకి అడుగు పెట్టి.. మొదటి సినిమాతోనే ఊహించని పాపులారిటీ అందుకుంటూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. అందుకే ఇప్పుడు మన తెలుగు హీరోయిన్ల టాలెంట్ ను గుర్తించి అటు దర్శక నిర్మాతలు కూడా ఇండస్ట్రీలో వారికి అవకాశాలు కల్పిస్తున్న విషయం తెలిసిందే. ఇది ఇలా ఉండగా చైల్డ్ ఆర్టిస్ట్ గానే ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన ఒక తెలుగమ్మాయి.. తెలుగులో అవకాశాలు లేక కోలీవుడ్ కి వెళ్ళిపోయింది. అక్కడే సత్తా చాటి స్టార్ హీరోయిన్గా పేరు దక్కించుకుంది. ఇప్పుడు మళ్లీ టాలీవుడ్ లోకి రీ ఎంట్రీ ఇచ్చి వరుస సినిమాలతో బిజీ అవ్వాలనే ప్రయత్నం చేస్తోంది.. ఆమె ఎవరో కాదు ఐశ్వర్య రాజేష్. దివంగత హీరో రాజేష్ కూతురిగా, ప్రముఖ సీనియర్ నటీమణి శ్రీ లక్ష్మీ మేనకోడలిగా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన ఐశ్వర్య రాజేష్.. తెలుగులో రాంబంటు అనే సినిమాలో చైల్డ్ ఆర్టిస్ట్ గా నటించి ఆకట్టుకుంది. తర్వాత కోలీవుడ్లో పలు సినిమాలు చేసిన ఈమె.. తెలుగులో రాజేంద్రప్రసాద్ లీడ్ రోల్ పోషించిన కౌసల్య కృష్ణమూర్తి సినిమాతో నటిగా తెలుగు తెరకు పరిచయమైంది. ఆ తర్వాత వరల్డ్ ఫేమస్ లవర్, టక్ జగదీష్ ఇలా పలు చిత్రాలలో నటించి.. ఈ ఏడాది అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో వెంకటేష్ భార్యగా భాగ్యం పాత్ర పోషించి, మరింత పాపులారిటీ అందుకుంది.. ఈ ఒక్క సినిమా



# చేయని తప్పుకు నన్ను బలిచేశారు: హేమ కన్నీరు



బెంగళూరు రేవ్ పార్టీ కేసులో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొన్న నటి హేమ, విజయవాడ ఇంద్రకీలాద్రిపై భావోద్వేగానికి గురయ్యారు. కనకదుర్గమ్మను దర్శించుకున్న అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ కన్నీటిపర్యంతమయ్యారు. తాను చేయని తప్పునకు మీడియా తనను బలిపశువును చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. దుర్గమ్మ సాక్షిగా తాను నిర్దోషినని స్పష్టం చేశారు.

ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా అమ్మవారి దర్శనానికి వచ్చానని, అయితే ఈ ఏడాది పర్యటనకు ఒక ప్రత్యేకత ఉందని హేమ తెలిపారు. “గత ఏడాది నాపై మీరంతా వేసిన నీలాపనిందలను ఈ దుర్గమ్మే తుడిచిపెట్టింది. చేయని తప్పుకు మీరందరూ నన్ను బలిచేశారు. ఆ సమయంలో ప్రతిక్షణం అమ్మవారే నాకు అండగా నిలిచి, కొండంత ధైర్యాన్నిచ్చారు. ‘నేనున్నాను, నువ్వు ముందుకెళ్లు’ అని నన్ను బతికించారు” అంటూ ఆమె ఉద్వేగానికి లోనయ్యారు. ఎన్ని జన్మలెత్తినా దుర్గమ్మ ఆశీస్సులను మర్చిపోలేనని అన్నారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులకు హేమ ఒక విజ్ఞప్తి చేశారు. “దయచేసి ఏదైనా వార్త ప్రచురించే ముందు నిజానిజాలు పూర్తిగా తెలుసుకోండి. ఈరోజు నేను గుడిలో ఉండి చెబుతున్నాను.. నేను ఆ తప్పు చేయలేదు” అని ఆమె మరోసారి స్పష్టం చేశారు.

# పుకార్లకు చెక్ పెట్టిన శోభిత...

## పెళ్లి తర్వాత కొత్త సినిమా ప్రకటన



నటుడు నాగచైతన్యతో వివాహం తర్వాత నటనకు దూరమయ్యారంటూ తనపై వస్తున్న వదంతులకు నటి శోభిత ధూళిపాళ ఒక్క ప్రకటనతో తెరదించారు. పెళ్లి తర్వాత కొంతకాలంగా సినిమాలకు విరామం తీసుకోవడంతో ఆమె కెరీర్‌పై రకరకాల ఊహాగానాలు చక్కర్లు కొట్టాయి. వాటన్నింటికీ చెక్ పెడుతూ, తాజాగా ఓ క్రేజీ తమిళ ప్రాజెక్టుకు ఆమె గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.గత కొంతకాలంగా శోభిత తన కెరీర్‌ను పక్కనపెట్టి, పూర్తిగా వైవాహిక జీవితంపైనే దృష్టి సారించారని ప్రచారం జరిగింది. నాగచైతన్యతో కలిసి అప్పుడప్పుడు కొన్ని ఫంక్షన్లలో కనిపిస్తున్నా, కొత్త సినిమాల ఊసు లేకపోవడంతో ఆమె ఇకపై నటించరనే వార్తలు బలపడ్డాయి. అంతేకాకుండా, ఆమె గర్భవతి అని, అందుకే బయటకు రావడం లేదని కూడా సోషల్ మీడియాలో కొన్ని కథనాలు వ్యాపించాయి.ఈ ఊహాగానాలన్నింటికీ ముగింపు పలుకుతూ, శోభిత ఓ భారీ చిత్రంలో నటించేందుకు అంగీకరించారు. విలక్షణ దర్శకుడిగా పేరుగాంచిన తమిళ డైరెక్టర్ పా. రంజిత్ దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ సినిమాలో ఆమె హీరోయిన్‌గా ఎంపికయ్యారు. ఈ చిత్రంలో హీరోగా దినేష్ నటిస్తుండగా, మరో ప్రముఖ నటుడు ఆర్య ఓ కీలక పాత్రలో కనిపించనున్నారు.ఈ కొత్త ప్రాజెక్టుతో, పెళ్లి తర్వాత కూడా తన కెరీర్‌ను కొనసాగించాలనే విషయంలో శోభిత చాలా స్పష్టంగా ఉన్నారని అర్థమవుతోంది. దీనికి నాగచైతన్య నుంచి కూడా పూర్తి మద్దతు లభిస్తోందని వారి సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. విభిన్నమైన కథలతో సినిమాలు తీసే పా. రంజిత్ చిత్రంలో శోభిత పాత్ర ఎలా ఉండనుందోనని ఇప్పుడు సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# అర్జున్ రెడ్డి వల్లే నాకీ గుర్తింపు: షాలిని పాండే

టాలీవుడ్‌లో సంచలనం సృష్టించిన ‘అర్జున్ రెడ్డి’ చిత్రంతో షాలినీ పాండే కథానాయికగా అడుగుపెట్టింది. విజయ్ దేవరకొండ సరసన ఆమె నటనకు ప్రేక్షకుల నుంచి విశేషమైన ప్రశంసలు దక్కాయి. ఆ సినిమా తన కెరీర్‌ను ఏ విధంగా మలుపు తిప్పిందో, నటిగా తనపై ఎలాంటి ప్రభావం చూపిందో తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె పంచుకున్నారు. ఆ సినిమా విజయం తనకు ఒత్తిడి కంటే ఎక్కువగా ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చిందని ఆమె స్పష్టం చేశారు.‘అర్జున్ రెడ్డి’ సినిమా అనుభవాల గురించి షాలినీ పాండే మాట్లాడుతూ, “ఆ సినిమా చేస్తున్నప్పుడు మేమంతా కొత్తవాళ్లం. అది మా అందరికీ దాదాపు మొదటి సినిమా. అందరం కలిసి ఒక మంచి సినిమా చేయాలనే తపనతో పనిచేశాం. సినిమా విడుదలై అంత పెద్ద విజయం సాధించిన తర్వాత, నాపై ఒత్తిడి పెరుగుతుందని చాలామంది అనుకున్నారు. కానీ నిజానికి నాకు నటిగా మంచి గుర్తింపు లభించిందనే భావన కలిగింది. నటి కావాలన్న నా కోరిక నెరవేరినందుకు ఎంతో సంతోషంగా అనిపించింది. ఆ సమయంలో ఒత్తిడిని ఎలా తీసుకోవాలో కూడా నాకు తెలియదు. ప్రతి క్షణాన్ని ఆస్వాదిస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాగే మంచి సినిమాలు చేయాలని మాత్రమే అనుకున్నాను” అని వివరించారు.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TEL-